## మల్లన్న సన్నిధిలో ఘనంగా దీపోత్సవం

**కొమురవెల్లి, నవంబరు 2, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామి సన్నిధిలో ఆదివారం కార్తీక దీపోత్స వం ఘనంగా నిర్వహించారు. కార్తీక శుద్ధ ద్వాదశి సందర్భంగా శ్రీ స్వామి వారి మహమండపంలో కార్తీక దీపోత్స వంలో భాగంగా 12వ రోజు శ్రీసూక్త,దుర్గా సూక్త, సరస్వతి సూక్త పారాయణ దీపోత్స వం జరిపించారు. కార్యక్రమం లో ఆలయ కార్య నిర్వహణ అధికారి టి.వెంకటేష్,సహాయ కార్యనిర్వ హణాధికారి శ్రీనివాస్, గ్రామస్తులు, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు దీపోత్స వంలో పాల్గొని తరించారు. ఆలయ సిబ్బంది భక్తులకుదీప ప్రమిదలు, పూజ సామాగ్రి సమ కూర్చారు. అనంతరం ఆలయ అర్చకులు దీపోత్స వంలో పాల్గొన్న సువాసినులకు ప్రసాద తాంబూలములను అందజేసి ఆశీర్వదించారు.



మల్లికార్జున స్వామి ఆలయంలో కార్తీక దీపోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం





# మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట

# వార్త

## గ్రామ సుభిక్షాన్ని కాంక్షిస్తూ హోమాలు

### -పూజాలో పాల్గొన్న భారది నరసింహారెడ్డి కుటుంబీకులు

**మనూర్, నవంబరు 2, ప్రభాతవార్త:** గ్రామ సుభిక్షాన్ని కాంకిస్తూ మండల పరిధిలోని మాయికోడ్ గ్రామస్థులు ప్రతి మాసం తొలి ఆదివారం వివేకానంద సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న హోమ పూజా కార్యక్రమాలు ఆదివారం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. గ్రామానికి చెందిన బారాది నరసింహారెడ్డి కుటుంబ సభ్యులు పూజల్లో పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు, ప్రసాద వితరణ (అన్నదానం) అందచేశారు. కార్యక్రమంలో వివేకానంద సేవా సమితి సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



మాయికోడ్‌లో హోమాలు నిర్వహిస్తున్న భక్తులు



పరిశ్రమ నిర్మాణ పనుల దృశ్యం

## అనుమతులు లేకుండానే పరిశ్రమ నిర్మాణం పనులు

### చోద్యం చూస్తున్న పంచాయతీ అధికారులు

**హత్నూర ,నవంబరు 2, ప్రభాతవార్త:** హత్నూర మండలం చందాపూర్ గ్రామం పరిధిలో ప్రభుత్వం అనుమతులు లేకుండానే ఒక పరిశ్రమ నిర్మాణ పనులు చేపడుతుందని, ఐనా సంబంధింత అధికారులు ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు పలువురు ఆరోపిస్తున్నారు. నూతనంగా పరిశ్రమ పెట్ట దానికి నిర్ణయించుకున్న యాజమాన్యం హెచ్ఎండిఏ అనుమతులు కానీ, గ్రామ పంచాయతీ అనుమతులు కానీ తీసుకోకుండానే నిర్మాణం పనులు కొనసాగిస్తుందని వారు ఆరోపిస్తున్నారు. నిర్మాణాలకు అవసరమైన అనుమతుల అనంతరమే నిర్మాణ పనులు చేపట్టాల్సి ఉండగా, అవేవీ పట్టించుకోని పరిశ్రమ తమ నిర్మాణ కార్యకలా పాలని యధావిధిగా కొనసాగిస్తుందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికే ప్రహరీ గోడ నిర్మాణంతో పాటు లోపల షెడ్డు నిర్మాణం కూడా నిర్మించి పూర్తి చేసిందని, అయిన ప్పటికీ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని వారు ఆరోపిస్తున్నారు. గ్రామ పంచాయతీ పరిధిలో జరిగే కార్య కలాపాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షి ంచాల్సి న సంబంధిత అధికారులు పట్టించుకోకపోవ డంతోనే, నిర్మాణాపనులు సాగుతున్నాయని వారువిమర్శిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు నిర్మాణంపనులలో నిబంధనలు అమలు జరిగేలా తగిన చర్య తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ఈ విషయమై గ్రామపంచాయతీ కార్యదర్శి రిజ్వాన్‌ను వివరణ కోరగా రేర్ సీల్ పరిశ్రమకు ఇప్పటివరకు ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేవని ఆయన పేర్కొన్నారు. అనుమతులు అనంతరమే పనులు చేపట్టాలని ఇప్పటికే తెలియజేశామని ఆయన అన్నారు. నోటీసులు చారీ చేయనున్నట్లు అయన పేర్కొన్నారు. పరిశ్రమ ప్రతినిధి మాట్లాడుతూ హెచ్ఎండియకు ప్రతిపాదనలు పంపించామని, అనుమతి రావాల్సి ఉందన్నారు.

## ఆపద వస్తే ...

# అంబులెన్సు రాదు..

..పెద్ద మున్సిపాలిటీకి ఒకే అంబులెన్సు

..ఉన్న ఒక అంబులెన్సు కాలం చెల్లినదే

..పట్టించుకోని అధికారులు...

**నారాయణఖేడ్, నవంబరు 2, ప్రభాతవార్త:** అత్యవసర సమయాన ఫోన్ చేస్తే కుయ్... కుయ్ .. మని పరుగు పరుగున రావాల్సి న అంబులెన్సు నారాయణఖేడ్ మండల కేంద్రంలో కనిపించేచట్లేదని పలువురు ప్రజలు అంటున్నారు. 108 నంబర్ కు ఎన్ని సార్లు ఫోన్ చేసిన అత్యవసర సమయంలో అందుబాటులోకి రావట్లేదని పలువురు క్షతగాత్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నారాయణఖేడ్ నియోజకవర్గంలో మొత్తం 5 అంబులెన్సు లు ఉండగా అందులోను కొత్తవి 3 కాగా 2 పాతవి వున్నాయి . అందులో కల్హేర్, సిర్గాపూర్, కంగ్టి నూతన అంబులెన్సు కాగా నారాయణఖేడ్, నూర్ 2 పాతవి. అవి కాలం చెల్లినవి ఉండడంతో రోగులు నానా ఇదిలా ఉండగా పడుతున్నారు. మారుమూల ప్రాంతమై కారస్గుత్తి, నాగలిగిద్ద లాంటి ప్రాంతాల్లో అంబులెన్సు సదుపాయము లేదు. అసలే ఆ మండలాల్లో కొన్ని తాండాలను రహదారులు లేక గర్భిణీ మాతలు రోడ్ పైనే ప్రసవం జరిగిన సంఘటనలు చూసాము. ఇంత జరిగిన అటు అధికారులకు గాని, ప్రజాప్రతినిధులకు గాని చీమ కుట్టినట్లు కూడా కావట్లేదని ఆయా అయా గ్రామాల ప్రజలు అంటున్నారు. ఒకవేళ అత్యవసరం వుండి ఫోన్ చేస్తే అవి సకాలంలో రావు. దింతో గత్యంతరం లేక ప్రయివేట్ వాహనాలకు ఆశ్రహించాల్సి న పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొన్దర్భంలో ప్రాణాలకు ముప్పు వచ్చినా సంఘటనకు వున్నాయి కూడ ,108 అంబులెన్సు లో ప్రథమ చికిత్స కు అవసరమైన పరికరాలు, మందులు కూడా సరిపడ రావట్లేదననే అపవాదం కూడా లేకపోలేదు.మండలం మొత్తం 62850 పాపులేషన్ ఉన్ పాత అంబులెన్స్ ఉండడంతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. అంబులెన్సు ను మార్చడంతో పాటు నూతన అంబులెన్సు వచ్చేలా ప్రజా ప్రతినిధులు అధికారులు చొరవ తీసుకోని 108 అంబులెన్సు కేతహించే విదంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.





కాలం చెల్లిన అంబులెన్స్





పాత అంబులెన్స్ దృశ్యం



జెండాను ఆవిష్కరిస్తున్న దృశ్యం

## సిఎస్‌సి హెల్త్ టెస్ట్‌లను రద్దు చేయాలి

### జీవో నంబరు 12ను సవరించాలి

### రెన్యువల్ కానీ 12 లక్షల మంది కార్మికుల బోర్డు కార్డులను యుద్ధప్రాతిపదికన రెన్యువల్ చేయాలి

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:** సిఎస్సీ హెల్త్ టెస్టులను రద్దు చేయాలని...భవన నిర్మాణ వెల్ఫేర్ బోర్డు స్కీములను ప్రైవేటు భీమా కంపెనీలకు ఇచ్చిన జీవో నంబరు 12ను సవరించాలని బిల్డింగ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్. రామ్మోహన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని కార్మిక కర్షక భవనంలో ఆదివారం జిల్లా బిల్డింగ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్(బిసిడబ్ల్యుయు-సిఐటియూ) జిల్లా 4వ మహాసభ జిల్లా అధ్యక్షులు చింతల వెంకటయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడారు. భవన నిర్మాణ కార్మికుల వెల్ఫేర్ బోర్డు నుంచే సంక్షేమ పథకాలు అందించాలన్నారు. సహజ మరణానికి రూ. 5లక్షల ఎక్స్ గ్రేసియా చెల్లించాలన్నారు. 1996 భవన నిర్మాణ కార్మికుల కేంద్ర చట్టం ప్రకారం వెల్ఫేర్‌బోర్డు అడ్వైజరీ కమిటీని నియమించి వారి నిర్ణయం ప్రకారమే బోర్డు నిధులను ఖర్చు చేయాలని కానీ వెల్ఫేర్ బోర్డు అడ్వైజరీ కమిటీని ఇప్పటివరకు నియమించకుండా ఆ ప్రభుత్వం, కార్మికశాఖ అధికారులు ఎలాంటి గుర్తింపు లేని భీమా కంపెనీలకు స్కీములను అప్పగించి కార్మికుల నోట్లో మట్టికొడుతున్నారని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 2009 నుంచి 2025 వరకు బోర్డులో 28 లక్షల కార్మికులు నమోదు చేసుకున్నారని తెలిపారు. 15 లక్షల మందిని మాత్రమే రెన్యువల్ చేసి ఒక్కొక్క కార్మికుడికి ప్రీమియం రూ.2,309 చొప్పున రూ.346,36 కోట్లు ప్రైవేటు భీమా కంపెనీలకు అప్పనంగా కట్టబెట్టారని ఆరోపించారు. 13 లక్షల కార్మికుల కార్డులు రెన్యువల్ చేయకుండా వారికి అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు. 12 రకాల స్కీముల్లో 4 మాత్రమే భీమా కంపెనీలకు అప్పగించి మిగతా 8 స్కీములను కార్మికులకు అందకుండా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులకు అందాల్సి న నష్టపరిహారాలు సకాలంలో ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తు న్నారని తెలిపారు. ప్రభుత్వం వెంటనే సిఎస్‌సి హెల్త్ టెస్టులను రద్దు చేయాలన్నారు. అక్రమంగా భీమా కంపెనీలకు ఇచ్చిన రూ.346 కోట్లు బోర్డులో జమ చేయలన్నారు. పెండింగ్‌లోఉన్న క్లెయిమ్స్ కు నిధులు విడుదల చేయాలన్నారు. రెన్యువల్ కానీ 12 లక్షల మంది కార్మికుల బోర్డు కార్డులను యుద్ధప్రాతిపదికన రెన్యువల్ చేయాలని ప్రభుత్వానికి విజ్ఞపి చేశారు. మహాసభలో సిఐటియూ ప్రతినిధులు, యూనియన్ నాయకులు గోపాల స్వామి, భాస్కర్, చొప్పరి రవికుమార్, రాజపేట శ్రీనివాస్, నాగరాజు, చిట్టి శ్రీనివాస్, కనగండ్ల శంకర్, వెంకటస్వామి, అంజనేయులు, ప్రభాకర్, యాదగిరి, నాగమణి, రేణుక, బాలలక్ష్మీ,సత్తయ్య, మల్లేశం, గణేష్, చంద్రయ్య పాల్గొన్నారు.





సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ అంజిరెడ్డి

## బకాయిలు ఇవ్వకుండా విజిలెన్స్ దాడులా

### -ఎమ్మెల్సీ డాక్టర్ చిన్నమైల్ అంజిరెడ్డి

**రామచంద్రాపురం, నవంబరు 2, ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా వ్యవస్థలను నిర్వీర్యం చేస్తోందని పట్టభద్రుల ఎమ్మెల్సీ డాక్టర్ చిన్నమైల్ అంజిరెడ్డి ధ్వజమెత్తారు. ఆదివారం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో అంజిరెడ్డి మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఫీజు రియింబర్స్ మెంట్ విడుదల చేయక ఇబ్బంది పెట్టిందని, ఆదే వారిలో కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్లుగా ఫీజు బకాయిలు విడుదల చేయకుండా విద్యార్థుల జీవితాలతో ఆటలాడుకుంటోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దాదాపుగా 12 వందల కోట్ల విడుదల చేసి మిగతావి దశల వారిగా విడుదల చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం హామి ఇచ్చిందని గుర్తు చేశారు. కమీషన్ల కొరకు కాంట్రాక్టర్లకు బిల్లులు విడుదల చేస్తున్నారని, విద్యార్థులకు మాత్రం బకాయిలు విడుదల చేయకపోవడం తగునా అని ప్రశ్నించారు. బకాయిలు చెల్లించకుండా ప్రయివేట కళాశాలలపై విజిలెన్స్ దాడులు చేయిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. 10లక్షల మంది విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమయ్యే పరిస్థితి దాపురించిందన్నారు. ప్రయివేటు విద్యాసంస్థల సమ్మెకు తమ పార్టీ మద్దతు ప్రకటించిందన్నారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ త్వరలో ఛలో హైద్రాబాద్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారన్నారు. ప్రభుత్వం స్పందించి వెంటనే ఫీజు రియింబర్స్ మెంట్ బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకుంటే విద్యార్థులతో కలిసి బిజెపి ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని అంజిరెడ్డి హెచ్చరించారు.

# చైతన్యంతోనే అవినీతి నిర్మూలన

### -విజిలెన్స్ వారోత్సవంలో హైడ్రా కమిషనర్ రంగనాథ్



జ్యోతి వెలిగించి విజిలెన్స్ వారోత్సవాలను ప్రారంభిస్తున్న హైడ్రా కమిషనర్

**రామచంద్రాపురం, నవంబురు 2, ప్రభాతవార్త:** వ్యవస్థల పట్ల, వాటి పనితీరుతో పాటు పౌరుల హక్కులకు సంబంధించి అందరిలోనూ అవగాహన ఉన్నప్పుడే అవినీతి నిర్మూలన సాధ్యమవుతుందని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ అన్నారు. చట్టాలపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించడంతో పాటు అనుసరించాల్సి న అవసరాన్ని ప్రజలకు వివరించాల్సి న బాధ్యత, వాటిని అమలు చేసే వారిపై ఉందన్నారు. గొలుసు కట్టు చెరువుల ప్రాధాన్యత, నాలాల ఆవశ్యకత, ప్రజావసరాలకు ఉద్దేశించిన భూముల పరిరక్షణవల్ల కలిగే ప్రయోజనాలపై ప్రజలందరికి తెలిసేలా హైడ్రా చర్యలు తీసుకుంటుందన్నారు. విజిలెన్స్ వారోత్స వాల్లో భాగంగా రామచంద్రాపురం పట్టణం బిహెచ్ఈఎల్ యాజమాన్యం నిర్వహించిన కార్యక్రమాన్ని హైడ్రా కమిషనర్ రంగనాథ్ జ్యోతి వెలిగించి ప్రారంభించి ప్రసంగించారు. హైడ్రా రాకముందు చెరువ ఎఫ్టీఎల్, బఫర్ పట్ల చాలా మందిలో అవగాహన లేదని, ప్రస్తుతం దాదాపుగా ప్రతి ఒక్కరికి తెలిసేలా చేశామన్నారు. ఇటీవల హైడ్రా వారోత్స వాల్లో భాగంగా ఏర్పాటు చేసిన ప్రదర్శనలో పాఠశాల విద్యార్థులు చెరువుల ఎఫ్‌టిఎల్(ఫుల్ ట్యాంక్ లెవల్), బఫర్, నాలాల బఫర్ కాపాడాల్సి న అవసరాన్ని కళ్లకు కట్టారన్నారు. చెరువుల చెంత, నాలాల పక్కల ఇంటి స్థలం కొనేవారు పైన పేర్కొన్న లెక్కలన్నీ సరిచూసుకుని కొంటారన్నారు. నగర భవిష్యత్తుకు హైడ్రా చేస్తున్న కృషికి ప్రజలందరి సహకారం లభిస్తుంటే వాటి అవశ్యకతను తెలుసుకోవడంతనే సాధ్యమైందని గుర్తు చేశారు. ఏడాదిలో దాదాపు వెయ్యి ఎకరాల ప్రభుత్వ భూమిని హైడ్రా కాపాడిందన్నారు. ఎన్ఆర్ఎస్సీ (నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్) తెలిపిన వివరాల ప్రకారం నగరంలో 61 శాతం చెరువులు కనుమరుగయ్యాయని, ఇదే కొనసాగితే వచ్చే 15 ఏండ్లలో మొత్తం చెరువులు కనుమరుగవడం తథ్యమని హెచ్చరించారు. చెరువులతో పాటు నాలాల పరిరక్షణకు హైడ్రా నడుం బిగించిందన్నారు. మొదటి విడతగా 6 చెరువులను అభివృద్ధి చేస్తున్నామన్నారు. చెరువులు, నాలాలు ఆక్రమణకు గురికాకుంటే వరదలను నియంత్రించగలమన్నారు. విజిలెన్స్ వారోత్స వాల్లో భాగంగా నిర్వహించిన పలు పోటీల్లో విజేతలుగా నిలిచిన ఉద్యోగులతో పాటు విద్యార్థులకు అవార్డులను హైడ్రా కమిషనర్ రంగనాథ్ అందచేశారు. కార్యక్రమంలో బిహెచ్ఈఎల్ జనరల్ మేనేజర్ ఏవి నాగభూషణ్, ఆయా విభాగాల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# స్పెషల్ డ్రైవ్‌తో సత్ఫలితాలు

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ టౌన్, నవంబరు 2, ప్రభాతవార్త:** భూభారతి దరఖాస్తుల పరిష్కారం పై మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూభారతి దరఖాస్తులు వేగవంతంగా పరిష్కరించడానికి జిల్లాలో 22 అక్టోబర్ నుండి 01 నవంబర్ వరకు, 10 రోజులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగిందన్నారు. గడిచిన 10 రోజుల్లో, తాసిల్దార్‌ల పరిధిలో 183, ఆర్డీవోల పరిధిలో 661 మరియు జిల్లా కలెక్టర్ స్వయంగా 168 ఫైల్స్ క్లియర్ చేసి జిల్లా మొత్తంలో 1012 దరఖాస్తులను శాశ్వతంగా పరిష్కరించడం జరిగిందని తెలిపారు. 1424 ఫైల్స్ తాసిల్దార్లు వాళ్ల పరిధిలో విచారణ పూర్తి చేసి ఆర్డిఓలకు పంపడం జరిగిందని తెలిపారు. 76 ఫైలు ఆర్డీవోలు అడిషనల్ కలెక్టర్‌కు, 61 ఫైల్లు అడిషనల్ కలెక్టర్ నుండి కలెక్టర్‌కు వెళ్లడం జరిగిందని తెలిపారు. మొత్తం జిల్లాలో ఈ 10 రోజుల వ్యవధిలో సుమారుగా 1012 దరఖాస్తులను శాశ్వతంగా పరిష్కరించడం, 1561 దరఖాస్తులను పై లెవెల్‌కి పంపడం ద్వారా, స్పెషల్ డ్రైవ్‌లో మొత్తం 2573 ఫైల్స్ వివిధ స్థాయిలలో క్లియర్ చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, సమస్త రెవెన్యూ సిబ్బందిని అభినందిస్తూ, ఇదే స్ఫూర్తితో పెండింగ్ లో ఉన్న దరఖాస్తులు అన్నింటిని సాధ్యమైనంత త్వరగా నిజాయితీగా, నిష్పక్షపాతంగా పరిష్కరించాలని రైతులకు ఇబ్బంది కలగకుండా చూడాలని ఆదేశించారు.



మాట్లాడుతున్న కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు సతీష్

## లింగంపల్లి గురుకులంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్న మంత్రి

### 51 రోజుల్లోనే రూ. 7కోట్ల 40లక్షల నిధులు మంజూరు

**మునిపల్లి, నవంబరు 2, ప్రభాతవార్త:** మునిపల్లి మండలం లింగం పల్లి గురుకుల పాఠశాల కూలీన 51 రోజుల్లోనే భవన నిర్మాణానికి రూ.7కోట్ల 40 లక్షల నిధులు మంజూరు చేయించాడని మండల కాంగ్రెస్ అధ్యక్షులు సతీష్ కుమార్,రాయికోడ్ మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డిలు అన్నారు. ఆదివారం నాడు మండలంలోని లింగంపల్లి గురుకుల పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులతో కలిసి మాట్లాడారు. డార్మెటరీ కూలిన వెంటనే సంఘటనా స్థలాన్ని పరిశీలించిన మంత్రి వెంటనే నూతన భవన నిర్మాణానికి ఎస్టిమేషన్, ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారని గుర్తు చేశారు. అప్పటి నుంచి అధికారుల వెంట పడుతూ ప్రణాళిక సిద్ధం చేసేంత వరకు పట్టువదలని విక్రమార్కుడిలా వారి వెంట పడుతూ నిధులు సాధించాడన్నారు. లింగంపల్లితో పాటు బుదేరా డిగ్రీ కళాశాల భవన నిర్మాణానికి ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు చేయించడన్నారు. అంతేకాకుండా 30కి.మీటర్లకు ఒకటి చొప్పున పిహెచ్ సిల నిర్మాణాలు జరుగుతున్నాయన్నారు. ఖమ్మంపల్లి, తాటిపల్లి మక్త క్యాసారం బిటిరోడ్ల పనులతో మండల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్య తీరాబోతుందన్నారు. కంకోల్‌లో రూ.1కోటి 45లక్షల నిధులతో పిహెచ్ సి భవన నిర్మాణం పనులు పూర్తి కావస్తున్నాయన్నారు. పెద్ద చెల్మెడలో సబ్ సెంటర్ ఏర్పాటుతో ప్రజలకు ఇబ్బందులు తొలిగాయాన్నారు .నియోజకవర్గంలో విద్యా, వైద్యానికి మంత్రి పెద్ద పీట వేస్తున్నారన్నారు. మునిపల్లి మండలంలో అభివృద్ధి పనులకు పెద్ద పీట వేస్తున్నారని కొనియాడారు. గత ప్రభుత్వం హయాంలో అభివృద్ధి జరిగిన పాపాన పోలేదన్నారు. బిఆర్ ఎస్ హయాంలో ఏదైనా అభివృద్ధి పనులు జరిగితే అది వారి వ్యక్తిగత అభివృద్ధి మాత్రమేనని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి రాంరెడ్డిమాజీ ఎంపీటీసీ పాండు, సీనియర్ నాయకులు సంగమేశ్వర్, రసూల్ పటేల్, మక్సూద్ పటేల్, మాజీ కో ఆప్షన్ మెంబర్ రహీం, నరేష్, సిద్దు,యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



అల్లాదుర్గంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేస్తున్న బిజెపి నాయకులు

## రేవంత్ వ్యాఖ్యలపై కమలదళం నిరసన

**అల్లాదుర్గం, నవంబరు 2, ప్రభాతవార్త:** హైద్రాబాద్‌లోని జూబ్లిహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, బిజెపి ప్రభుత్వంపై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ మండల కేంద్రమైన అల్లాదుర్గంలో భారతీయ జనతా పార్టీ నాయకులు నల్ల భ్యాడ్జీలు ధరించి కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షులు జిన్నా భాస్కర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి కాల రాములులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి దేశ గౌరవం, జవాన్ల త్యాగాలు, జాతీయ భద్రత లాంటి అంశాలపై అసభ్యకరంగా వ్యాఖ్యలు చేయడం భారత ప్రజలకు భాదకల్పించిందని విచారం వ్యక్తం చేశారు. పహల్గాం ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు అండగా నిలిచేలా నరేంద్ర మోదీ ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటూ ఉంటే సిఎం పిఎంపై అనుచిత వాఖ్యలు చేయడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ నేతలు తమ వాఖ్యలపై సమాదానం చేప్పి తప్పు జరిగిందని ప్రజల ముందు క్షమాపణలు చెప్పాలని, లేకుంటే సహించేది లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో మండల బిజేవైఎం అధ్యక్షులు వడ్ల బాలరాజ్, ఆయా గ్రామాల పార్టీ బూత్ అధ్యక్షులు సుధీర్, రవి, ప్రభాకర్, వీరేశం తదితరులు పాల్గొన్నారు.

# వాటీజ్ దిస్ డర్టీ..

- గురుకుల పాఠశాలలో వంటగదుల అపరిశుభ్రతపై కలెక్టర్ సీరియస్
- దగ్గిర ఉండి మరీ క్లీనింగ్
- ఇకమీదట ఇలా ఉంటే ఉపేక్షించకండి డిసివోకు ఆదేశం
- ప్రభుత్వ ఆస్పత్రిలోనూ ఆకస్మిక తనిఖీ

**మిరుదొడ్డి, నవంబరు 2,ప్రభాతవార్త :** మండల పరిధిలోని అల్వాల్ గ్రామంలో గల తెలంగాణ సాంఘీక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాలను జిల్లా కలెక్టర్ కె.హైమావతి ఆదివారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మధ్నాహ్న భోజన ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆహార పదార్థాలను తనిఖీ చేశారు. నాణ్యమైన ఆహార పదార్థాలను మాత్రమే వాడాలని కాలం చెల్లిన పదార్థాలు వాడకూడదని వంట సిబ్బందిని ఆదేశించారు. డ్రైనింగ్ హాల్, వంటగది లోపల అపరిశుభ్రంగా ఉన్నందున వంట సిబ్బందిపై అగ్రహం వ్యక్తం చేశారు. దగ్గరుండి శుభ్రం చేయించారు. డైనింగ్ హాల్, వంట గది పరిసరాలు శుభ్రంగా లేనందున గురుకుల ప్రిన్సి పల్, సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిసిఓకు ఫోన్ ద్వారా ఆదేశించారు.



గురుకుల పాఠశాలలో భోజనాన్ని పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ హైమావతి

**ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన : కలెక్టర్**

అక్బర్‌పేట-భూంపల్లి మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ హైమావతి ఆకస్మికంగా సందర్శించారు. హాజరు రిజిస్టర్, ఓపి రిజిస్టర్ తనిఖీ చేశారు. ఎఎన్ఎం, అటెండర్ మాత్రమే విధుల్లో ఉండడంతో ఆగ్రహం వ్యక్తం చేసి రూల్స్‌కి విరుద్దంగా సెలవులు తీసుకుంటే విధులకు హాజరు కాకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆసుపత్రికి వచ్చే పేదలకు ఓపికగా మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే వైద్యం చేయించుకోవాలని ఆసుపత్రికి వచ్చిన రోగులకు సూచించారు. ప్రైవేటు ఆసుపత్రికి వెళ్లి డబ్బులు వృధా చేసుకోవద్దన్నారు.



మాట్లాడుతున్న ఎంపి ఈటెల రాజేందర్

## కంటోన్మెంట్ బోర్డు ప్రాంతాల అభివృద్ధికి కృషి

### ఎంపి ఈటల రాజేందర్

**కంటోన్మెంట్, నవంబరు 2 ప్రభాతవార్త:** కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని వివిధ ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తానని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ తెలిపారు. అదివారం 5వ వార్డు న్యూ వాసవీ నగర్ సెక్టార్ ఏ కాలనీలో నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. వాసవీ కాలనీలో నెలకొన్న రోడ్లు, డ్రైనేజీ, మంచి నీరు వంటి సమస్యలు ఏమైనా ఉంటే బోర్డు మెంబర్ బానుక నర్మద దృష్టికి తీసుకు రావాలని ఆయన సూచించారు. వాటి పరిష్కారానికి అన్ని విధాలా కృషిచేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా కాలనీ నూతన కార్య వర్గాన్ని అయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సామాజిక కార్యకర్త తెలుకుంట సతీష్ గుప్త, కాలనీ అధ్యక్షుడు వినయ్, కార్యదర్శి వేణను, కోశాధికారి శివ, కాలనీ ప్రతినిధులు మహేశ్, దాచే పల్లి వెంకట క్రిష్ణ, బచ్చు అమర్‌నాథ్, జి.గౌరి శంకర్,లక్ష్మి నారాయణ, వినోద్, రాచమల్ల అజయ్, లక్ష్మణ్ రావ్ తదితరులు పాల్గొన్నారు.

## 'యాదవులు అన్ని రంగాల్లో రాణించాలి'



ఆంజనేయులకు నియామకపత్రాన్ని అందజేస్తున్న రాములుయాదవ్

**సైఫాబాద్, నవంబరు 1 ప్రభాతవార్త:** యాదవులు అన్ని రంగాల్లో రాణించాలని, ముఖ్యంగా చట్టసభలలో ప్రాతినిధ్యం సాధించాలని జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు రాములుయాదవ్ పిలుపు నిచ్చారు.లేకపోతే యాదవులు కాలగర్భంలో కలిసిపోతారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన యాదవుల సమావేశంలో ఆయన మాట్లాడారు. యాదవులు ఆర్థిక, రాజకీయ, సామాజిక రంగాలలో రాణించాలని, యాదవ జాతిని కాపాడుకోవాలని, జాతికి అంకితం కావాలని పిలుపునిచ్చారు.జాతీయ యాదవుల ప్లీనరీ సమావేశం లో హైదరాబాద్ నగరంలో పెద్దఎత్తున ఫిబ్రవరి మాసంలో నిర్వహిస్తున్నామని చెప్పారు. ప్లీనరీ సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన నల్లగొండ జిల్లా యాదవ హక్కుల పోరాట సమితి అధ్యక్షుడిగా ఎస్.ఆంజేయులు, రంగారెడ్డిజిల్లా అధ్యక్షుడిగా భద్రి రమేష్‌ను నియమించారు. సమావేశంలో సమితి రాష్ట్ర అధ్యక్షుడు దేవేందర్‌యాదవ్, కార్యనిర్వాహక అధ్యక్షుడి పి.శ్రీనివాస్, లక్ష్మి, నాయకులు నర్సయ్య యాదవ్, పరుశురామ్‌యాదవ్, శ్రీనివాస్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు పరిష్కరించడంలో అధికారులు విఫలం

### బిజెపి నేత కట్ల అశోక్



కార్వాన్ లో డ్రైనేజీ పనులు చేయిస్తున్న కట్ల అశోక్

**మెహిదీపట్నం నవంబరు 2, ప్రభాతవార్త :** ప్రజా సమస్యలు పరిష్కరించడంలో అధికారులు విఫలమయ్యారని బిజెపి కార్వాన్ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ కట్ల అశోక్ ఆరోపించారు. ఆదివారం కార్వాన్ డివిజన్‌లోని భాంజవాడి, సాహూ కార్వాన్ బస్తీలలో పర్యటించి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భాంజవాడి, సాహూ కార్వాన్ బస్తీలలో గత కొద్ది రోజులుగా కలుషిత జలాలు, డ్రైనేజీ సమస్యలు నిత్య కృత్యంగా మారాయన్నారు. సంబంధిత అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోకపోవడంతోనే సమస్యలు నెలకొంటున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. బస్తీలలోని స్థానిక ప్రజలు అధికారులకు ఫిర్యాదు చేస్తే సమస్యలను ఎందుకు పరిష్కరించడం లేదని ప్రశ్నించారు. ప్రజా సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలం చెందిన అధికారులపై వేటువేయాలని డిమాండ్ చేశారు.

## ఆల్ సోల్స్‌డే ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్న ఎమ్మెల్యే



పాదర్ ఆశీర్వచనం స్వీకరిస్తున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

***సికింద్రాబాద్, నవంబరు 2 ప్రభాతవార్త :*** మరణం భౌతికంగా వ్యక్తులను దూరం చేసినప్పటికీ, వారి జ్ఞాపకాలు, ప్రేమ మాత్రం శాశ్వతంగా ఉంటుందని మాజీమంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. ఆదివారం ఆత్మల దినం (ఆల్ సోల్స్ డే) సందర్భంగా బన్సీలాల్ పేట డివిజన్‌లోని బోయగూడలోగల క్రిస్టియన్‌గ్రేవ్ యార్డ్‌లో నిర్వహించిన ప్రత్యేక ప్రార్ధనలలో పాల్గొన్నారు. ప్రార్ధనల అనంతరం ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ను పాదర్ ఆశీర్వచనం చేశారు. ప్రార్ధనల నిమిత్తం గ్రేవ్ యార్డ్‌కు వచ్చిన వారికి ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ వ్యక్తిగతంగా బిస్కెట్స్, వాటర్ బాటిల్స్, జ్యూస్ లను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే వెంట కార్పొరేటర్ కుర్మ హేమలత, పద్మారావునగర్ బిఆర్‌ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు వెంకటేషన్‌రాజు, మాజీ ఎమ్మెల్సీ స్టీఫెన్‌సన్, పాదర్ ఆరోగ్యం, గ్రేవ్‌యార్డ్ కమిటీ సభ్యులు జయరాజ్, జ్యూట్‌పాల్, నాయకులు మహేందర్ గౌడ్, అంబులెన్స్ సురేష్, కొత్తూరు వెంకట్, సుధాకర్‌రెడ్డి,శ్రీనివాస్ ఉన్నారు.

## ఎంఎల్.నరసింహారావు సాహితీ సేవాపురస్కారం

**నాంపల్లి, నవంబరు 2 ప్రభాతవార్త :** డా. ఎం.ఎల్.నరసింహారావు జయంతిని పురస్కరించుకుని ప్రముఖ రచయిత, కవి, అనువాదకుడు ఎలనాగకు డా. ఎం.ఎల్.నరసింహారావు సాహితీ సేవాపురస్కారం బహూకరించనున్నట్లు శ్రీకృష్ణదేవరాయ తెలుగు భాషానిలయం గౌరవ కార్యదర్శి టి.ఉడయవర్లు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు, తెలుగు భాషానిలయం అధ్యక్షుడు డా. కె.వి.రమణాచారి అధ్యక్షతన 9వ తేదీ ఆదివారం రాత్రి 6గంటలకు భాషానిలయంలోని రావిచెట్టు రంగారావు సభావేదికలో జరిగే ఈ కార్యక్రమానికి సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు ఆచార్య వెలుదండ నిత్యానందరావు ముఖ్యఅతిథిగా విచ్చేసి ఆత్మీయ అతిథి ఓయు విశ్రాంతాచార్యుడు డా. మసన చెన్నప్ప తదితరులతో కలిసి ఎలనాగను ఘనంగా సత్కరించి సాహితీ సేవాపురస్కారం బహూకరిస్తారని, అధిక సంఖ్యలో సాహితీప్రియులు, ఔత్సాహిక ప్రేక్షకులు విచ్చేసి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఉడయవర్లు కోరారు.

# బిసిల రిజర్వేషన్‌లు అన్ని విభాగాల్లో అమలు చేయాలి

### తెలంగాణ బిసి లాయర్స్ అసోసియేషన్



మాట్లాడుతున్న తలకొక్కుల రాజు

**సైఫాబాద్, నవంబరు 2 ప్రభాతవార్త:** న్యాయ వ్యవస్థలోని అన్ని విభాగాల్లో, సంస్థల్లో బిసి రిజర్వేషన్‌లు అమలు చేయాలని తెలంగాణ బిసి లాయర్స్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. ముఖ్యంగా హైకోర్టు,సుప్రీంకోర్టు జడ్జిల నియామకాల్లో బిసిలకు అన్యాయం జరుగుతుందని, అన్ని విభాగాల్లోని నామినేటేడ్‌పోస్టులలో బిసిలకు సరైన ప్రాతినిధ్యం ఇవ్వడంలేదని, పబ్లిక్ ప్రాసిక్యూటర్స్, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్స్, జిపి, ఎజిపి, స్టాడింగ్ కౌన్సిల్స్‌లో న్యాయం చేయాలని అసోసియేషన్ కోరింది. ఆదివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన బిసి లాయర్స్ అసోసియేషన్ అవిర్భావ సమావేశంలో అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తల కొక్కుల రాజు, పోన్నం దేవరాజుగౌడ్ మాట్లాడుతూ ప్రధాన శాఖాలన్ని అగ్రకులాల గుప్పిట్లో పెట్టుకుని ప్రాధాన్యత లేని పోస్టులలో బిసిలకు కేటాయించడం సమంజసం కాదన్నారు. ముఖ్యంగా ప్రభుత్వం కేటాయించిన బిసిల 42 శాతం రిజర్వేషన్లను అన్ని శాఖలలో అమలు చేయాలని, ఈ రిజర్వేషన్‌లను కేంద్ర ప్రభుత్వం 9వ షెడ్యూల్‌లో చేర్చాలని, ప్రభుత్వ శాఖాల్లోని నామినేటేడ్ పోస్టులలో బిసిలకు 42 శాతం కేటాయించాలని, బార్ కౌన్సిల్ ఎన్నికల్లో రిజర్వేషన్‌ల విధానాన్ని అమలు చేయాలని, జూనియర్ న్యాయవాదులకు నెలకు 30 వేలు స్టైఫండ్ చెల్లించాలని వారు కోరారు. పై డిమాండ్ల సాధన కోసం ఈ నెల 29న ఒక సదస్సు ఏర్పాటు నిర్వహిస్తున్నామని, ఈ సందర్భంగా అసోసియేషన్‌కు నూతన కమిటీని ఎన్నుకోవడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో అసోసియేషన్ ప్రతినిధులు పూస మల్లేష్, ఎ.కోమరయ్య, జక్కుల వంశీకృష్ణ, రాజేశ్వర్, సాహితి తదితరులు పాల్గొన్నారు.

# కారణజన్ముడు ప్రధాని నరేంద్ర మోడీ

### రాజ్యసభ సభ్యుడు, బిజెపి ఒబిసి మోర్చా జాతీయ అధ్యక్షుడు కె.లక్ష్మణ్




రాగం రచించిన యోగస్థ తెలుగు అనువాద పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న రాజ్యసభ సభ్యుడు కె.లక్ష్మణ్

**చిక్కడపల్లి నవంబరు 2 (ప్రభాతవార్త):** ప్రధాని నరేంద్ర మోడీ కారణజన్ముడని రాజ్యసభ సభ్యుడు, భాజపా ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు కె.లక్ష్మణ్ అన్నారు. ఆదివారం వసుంధర బిల్డక్స్ ఆధ్వర్యంలో రాగం రచించిన యోగస్థ తెలుగు అనువాద పుస్తకావిష్కరణ కార్యక్రమం చిక్కడపల్లి త్యాగరాయ గానసభలో జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన పుస్తకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. ప్రాచీన కళలు, అలవాట్లు కనుమరుగవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు నేటి యువత పాశ్చాత్య సంస్కృతి మోజులో పడి పిజ్జాలు, బర్గర్ వంటివి తింటూ ఆరోగ్యాన్ని పాడు చేసుకుంటున్నారన్నారు. దీంతో చిన్నపాటి జబ్బులకే ఆసుపత్రులకు పరుగులు తీస్తున్నారని చెప్పారు. ప్రధాని నరేంద్రమోదీ మితమైన ఆహారం తీసుకుంటూ దేశానికి కీర్తిప్రతిష్టలు తీసుకొస్తున్నారని తెలిపారు. యోగా, మెడిటేషన్‌లో బలంగా ఉంటూ సమాజాన్ని మరింత బలంగా తయారుచేయాలని సూచించారు. సిద్దేశ్వర వంటి గురువులు సమాజానికి అవసరమన్నారు. దేశ సం పదైన యువత మత్తుపదార్థాలు, మద్యానికి బానిస లుగా మారి సమాజానికి, కుటుంబానికి భారం కాకూడదన్నారు. పుస్తకాలు చదివి దైనందిన జీవితంలో మార్పులు తెచ్చుకోవాలన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ పావని, వసుంధర బిల్డక్స్ వ్యవస్థాపక డైరెక్టర్లు పోతిరెడ్డి రమేష్‌బాబు, వరుణ్ అగర్వాల్, డైరెక్టర్ పోలీసపటేల్ శ్రీనివాస్‌రెడ్డి, గానసభ అధ్య క్షుడు కళా జనార్ధనమూర్తి, ప్రముఖులు రాగం, పోతిరెడ్డి సందీప్, భాజపా సికింద్రాబాద్ పార్లమెంట్ సంయుక్త కన్వీనర్ ఎ.వినయ్‌కుమార్, ప్రముఖులు కె.రాహుల్, జంబునాథ్, నేతలు వీఎస్టీ రాజు, శ్రీకాంత్, ఎండీ మహమూద్ పాల్గొన్నారు.

# టిడిపి బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలి

### హైదరాబాద్ పార్లమెంట్ సమన్వయకర్త సురేందర్‌సింగ్



కార్వాన్‌లో జరిగిన సమావేశంలో పాల్గొన్న సురేందర్ సింగ్, బుగిడి అనూప్ కుమార్

**మెహిదీపట్నం, నవంబరు 2, ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ ముందుకు వెళ్లాలని ఆ పార్టీ హైదరాబాద్ పార్లమెంట్ సమన్వయకర్త సురేందర్‌సింగ్ కోరారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో వ్యవహరించాల్సి న తీరుపై ఆదివారం కార్వాన్‌లో నియోజకవర్గస్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా సురేందర్ సింగ్, మాజీ రాష్ట్ర అధికార ప్రతినిధి బుగిడి అనూప్ కుమార్ హాజరై మాట్లాడారు...జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి బలమైన క్యాడర్ ఉందని గుర్తు చేశారు. నియోజకవర్గంలో టిడిపి ఓట్లే గెలుపు ఓటములను ప్రభావితం చేస్తాయన్నారు. అలాంటి జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి పోటీలో లేకపోవడం బాధాకర విషయమన్నారు. ఉప ఎన్నికలో టిడిపి నాయకులు, కార్యకర్తలు తటస్థంగా వ్యవహరించాలని కోరారు. అదేవిధంగా కార్వాన్ నియోజకవర్గంలో టిడిపి పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. రానున్న జిహెచ్ఎంసి ఎన్నికల్లో నియోజకవర్గంలోని అన్ని డివిజన్లలో అభ్యర్థులు పోటీ చేయాలని కోరారు. సమావేశంలో నర్సింగ్‌రావు, నితీష్ సింగ్, కైరుద్దీన్, చంద్ర కిరణ్, శీను, రితీష్‌లు పాల్గొన్నారు.

## డాక్టర్ సి.నారాయణరెడ్డి యాదిలో... సినీ గీతాలాపన

**చిక్కడపల్లి నవంబరు 2 (ప్రభాతవార్త):** రాష్ట్ర ప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో ఆదివారం చిక్కడపల్లి త్యాగరాయణ గానసభలోని కళావెంకటదీక్షితులు కళావేదికలో కల్పనా కళానికేతన్ అధినేత, ప్రముఖ రంగస్థల కళాకారుడు జంగయ్యగౌడ్ ఆధ్వర్యంలో జ్ఞానపీట్ పురస్కార గ్రహీత డాక్టర్ సి.నారాయణరెడ్డి యాది కార్యక్ర మంలో భాగంగా తెలుగు, హిందీ సినీ గాన మందార మకరందం పేరు తో సినీ గీతాలాపన కార్యక్రమం జరిగింది. ప్రముఖ రంగస్థల నటులు, ఇండియన్ నేషనల్ థియేటర్ ప్రధాన కార్యదర్శి డి.నాగేందర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సింగరేణి కాలరీస్ పూర్వ ఎగ్జిక్యూటివ్‌డైరెక్టర్ ఇ.భుమారావు హాజరుకాగా కార్యక్రమంలో న్యాయవాది పొన్నం శ్రీనివాస్‌రావు, మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు.

## అయ్యప్పస్వాములు పాదయాత్రను ప్రారంభం

**కంటోన్మెంట్, నవంబరు 2 ప్రభాతవార్త:** అయ్యప్ప స్వామి నామ స్మరణ ఎంతో మధురమని మోండా డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నేత, చిర్రబోయిన సంతోష్‌యాదవ్ అన్నారు. మోండా డివిజన్‌లోని ఈస్ట్ మారేడ్‌పల్లిలోని లోహియనగర్ ప్రాంతాలకు చెందిన అయ్యప్ప స్వాములు అదివారం వైఎంసీఏ సమీపంలోని సిద్ధి వినాయక టెంపుల్ నుంచి శబరిమలకు పాద యాత్రగా వెళ్తున్నవారికి సహాయ సహకారాలు అందించి మహా పాదయాత్ర లను ప్రారంభించారు. ముందుగా ఆలయంలో పూజలు నిర్వహించి అనం తరం జెండా ఊపి అయ్యప్ప స్వాముల పాదయాత్రను ప్రారంభించారు.

## సమాజ సంక్షేమంలో కమ్మకులస్థుల పాత్ర అమోఘం

### మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**హైదరాబాద్, నవంబరు 2 ప్రభాతవార్త :** సమాజంలో అట్టడుగు వర్గాల సంక్షేమానికి కమ్మకులస్థుల కృషి హర్షనీయమని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఆదివారం కమ్మసంఘ కార్తీక వనభోజనాలు బహాదూర్‌పల్లి సాయినాథ్ సొసైటీ ఆవరణలో జరిగాయి. ఈసందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ కమ్మ సంఘం ఆధ్వర్యంలో ప్రతిసంవత్సరం నిర్వ హించే కార్తీక వనబోజనాలకు ఎంతో ప్రత్యేకత ఉందన్నారు. సమాజంలోని అట్టడుగు వర్గాల సంక్షేమానికి సంఘ నిర్వాహకులు చేస్తున్నకృషి అభినంద నీయమన్నారు. కెజిఎఫ్‌ఛైర్మన్ కుసుమకుమార్ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తం గా ఉన్న కమ్మకులస్తులను ఏకంచేసి రానున్న రోజులలో కమ్మ ఖ్యాతి నలు దిశలా చాటేందుకు కృషిచేయాలని పిలుపునిచ్చారు. పలువురు ప్రముఖులు కమ్మవారిసేవలను వివరించారు. కార్యక్రమంలో సినీ ప్రముఖులు రఘు, భవాని, కూకట్‌పల్లి కాంగ్రెస్‌పార్టీ ఇంచార్జి బండి రమేశ్, మన్నె సతీష్ కుమార్, అడుసు మిల్లి శ్రీనివాసరావు, అప్పసాని రాజేశ్, మాజీ కార్పొరేటర్ బొడ్డు వెంకటేశ్వరరావు,, కుత్బుల్లాపూర్ కమ్మ సంఘ అధ్యక్షులు బొడ్డు రవిశంకర్ రావు, ప్రధాన కార్యదర్శి బొబ్బా రంగారావు, గౌరవ అధ్యక్షులు సుంకవెల్లి వీరబాబు, బొడ్డు అశోక్‌రావు కమ్మసంఘ కార్యవర్గ ప్రతినిధులు పాల్గొని అతిధులను సత్కరించారు.

# శ్రీవేంకటేశ్వరస్వామి అద్భుతాల సమాహారమే హరే శ్రీనివాస! పుస్తకం



హరే శ్రీనివాస! పుస్తక రచయిత రమణాచారిని సత్కరిస్తున్న వేణుగోపాల్, బాలాచారి, దైవజ్ఞశర్మ

**రవీంద్రభారతి, సెప్టెంబరు 2 ప్రభాతవార్త :** తిరుమల తిరుపతి దేవస్థానాల కార్యనిర్వహణ అధికారి(ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్-ఈఓ)గా డా. కె.వి.రమణాచారి ఆ కలియుగం దైవం శ్రీవేంకటేశ్వరస్వామికి అనితర సేవలందించడంలో ఎదురైన పరీక్షలు, పరాజయాలు, దిగ్విజయాల అద్భుతాల సమాహారమే ఆయన రచించిన 22 శీర్షికల 192 పేజీల హరే శ్రీనివాస! పుస్తకమని వక్తలు అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాహిత్య అకాడమీ ప్రతిష్టాత్మకం నిర్వహిస్తున్న సాహిత్యవారంలో ఈవారం విశ్రాంత ఐఎఎస్ అధికారి, తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు డా. కె.వి.రమణాచారి రచించిన హరే శ్రీనివాస... పుస్తక పరిచయం ఆసక్తికరంగా జరిగింది. తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి డా. నామోజు బాలాచారి సభాధ్యక్షతన రవీంద్ర భారతిలోని సమావేశ మందిరంలో జరిగిన ఈ పుస్తక పరిచయం కార్యక్రమానికి కాళోజీ అవార్డు గ్రహీత డా. అమ్మంగి వేణుగోపాల్ ముఖ్యఅతిథిగా, దూరదర్శన్ పూర్వకార్యక్రమ నిర్వహణాధికారి డా. ఓలేటి పార్వతీశం గౌరవ అతిథిగా, తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ సంచాలకుడు డా. ఏనుగు నరసింహారెడ్డి, సరస్వతి ఉపాసకుడు దైవజ్ఞశర్మ ఆత్మీయ అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. శ్రీ వేంకటేశ్వర భక్తిఛానల్ (ఎస్‌విబిసి), అఖండ హరినామ సంకీర్తన సంకల్పంతో 2007వ సంవత్సరంలో మొదలైన గోవిందా-గోవిందా నామస్మరణ నేటికీ జాజ్జ్వల్యమానంగా సాగుతూనే ఉందన్నారు. అలాగే అశేష భక్తుల సౌకర్యార్థం వైకుంఠం క్యూకాంప్లెక్స్‌ను ఎయిర్ కండిషన్డ్ చేయించడం, వృద్ధులకు, వికలాంగులకు నేరుగా ప్రత్యేక దర్శన సదుపాయాలు, తరిగొండ అన్నమాంబ అన్నప్రసాద మందిరంలో ఉచిత భోజనం, చంటిపిల్లల తల్లిదండ్రులకు మహాద్వారం నుండి నేరుగా దర్శనం ఇలా మరెన్నో అద్వితీయ సదుపాయాలు సంకల్పసిద్ధితో, స్వామివారి కృపతో డా. కె.వి.రమణాచారి భక్తుల కోసం సాధించారని గుర్తుచేశారు. చివరిగా పుస్తక రచయిత డా. కె.వి. రమణాచారిని జ్ఞాపికతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి అధికసంఖ్యలో సాహితీవేత్తలు, ఔత్సాహిక ప్రేక్షకులు విచ్చేసి కార్యక్రమాన్ని సుసంపన్నం చేశారు.



ఆలయంలో పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్

## శివలింగం ప్రతిష్ట పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే

**సికింద్రాబాద్, నవంబర్ 2 ప్రభాతవార్త :** కార్తీక మాసం మహా శివుడికి ఎంతో ప్రీతిపాత్రమైన మాసం అని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఆదివారం బన్సీలాల్ పేట డివిజన్ బోయగూడ లో గల ఉప్పలమ్మ దేవాలయం ప్రాంగణంలో శివలింగం ప్రతిష్ట పూజలలో పాల్గొన్నారు. పూజల అనంతరం ఆలయ నిర్వాహకులు ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ను సన్మానించారు. కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు వెంకటేషన్ రాజు, నాయకులు ప్రేమ్, కొత్తూరు వెంకట్, నెరేళ్ళ రవి, శాంతి కుమార్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## పండ్లు ఆకారంలో కార్ల ప్రదర్శన



సుధాకార్స్ మ్యూజియంలో ప్రదర్శనలోని కార్లు

**చార్మినార్, నవంబరు 2 ప్రభాతవార్త :** హైదరాబాద్ పాతబస్తీ బహదూర్‌పురలోని సుధాకార్స్ మ్యూజియం లో 25వ మ్యూజియం వార్షికోత్సవం సందర్భంగా చిన్నారులను ఆహ్లాద పరిచేలా రూపొందించిన తొమ్మిది కొత్త కార్లను సుధాకార్ మ్యూజియం వ్యవస్థాపకులు సుధాకర్ శనివారం పారంభించారు. పుచ్చకాయ, ఫైనాఫిల్, యాపిల్, ఆరంజి, జామ, టమాటో వంటి పండ్లు ఆకారంలో ఉండే కార్లుతో పాటు గ్లోబ్ ఆకారంలో ఉన్న కారు,ఇంటి ఆకారం కారు ప్రదర్శనలో ఉన్నాయని ఆయన తెలిపారు.

## నేడు పాతబస్తీలో విద్యుత్ వినియోగదారుల దినోత్సవం

**చార్మినార్, నవంబరు 2 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర విద్యుత్ రెగ్యులేటరీ కమిషన్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఈ నెల 3వ తేదీన విద్యుత్ వినియోగదారుల దినోత్సవాన్ని నిర్వహించనున్నామని మీరాలం విద్యుత్ ఏడిఈ వెంకటేష్‌గౌడ్ తెలిపారు. పాతబస్తీ మీరాలం సబ్ స్టేషన్ వద్ద సోమవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12.30 గంటలు వరకు విద్యుత్ వినియోగదారుల సమావేశం జరుగుతుందని ఆయన తెలియజేశారు. మీరాలం సెక్షన్, చందూలాల్ బారాదరి సెక్షన్, కిషన్‌బాగ్ సెక్షన్, అత్తాపూర్ సెక్షన్ ఏఈల పరిధులలోని విద్యుత్ వినియోగదారులు విద్యుత్‌కు సంబంధించిన సమస్యలు,కరెంటు బిల్లులకు చెందిన సమస్యలు, బిల్లులో పేరు మార్పిడి, చిరునామా మార్పులు, విద్యుత్ మీటర్లకు సంబంధించిన సమస్యలపై వినియోగదారులు వినతిపత్రాలు అందజేయవచ్చునని ఆయన తెలిపారు. మీరాలం సబ్ డివిజన్ కార్యాలయం, మీరాలం విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద జరగనున్న విద్యుత్ వినియోగదారుల దినోత్సవ కార్యక్రమంలో ఏడిఈతోపాటు ఆయా విద్యుత్ సెక్షన్ల ఏఈలు పాల్గొంటున్నారని, ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఏడిఈ వెంకటేష్‌గౌడ్ విజ్ఞప్తి చేశారు.

## చట్టసభలతో యాదవ కులస్థుల సంఖ్య పెరిగేందుకు సమిష్టి కృషి: బిసివై జాతీయ అధ్యక్షుడు రామ్‌చంద్రయాదవ్

**కుత్బుల్లాపూర్, నవంబరు 2 ప్రభాతవార్త :** ఉభయ రాష్ట్రాలలో యాదవ కులస్థులు చట్టసభలలో స్థానాలను కైవసం చేసుకునేందుకు సమిష్టి కృషి చేయాలని బిసివైపార్టీ అధ్యక్షుడు బోడె రామచంద్రయాదవ్ పిలుపునిచ్చారు. ఆదివారం కుత్బుల్లాపూర్ గోకుల యాదవ సంఘ ఆధ్వర్యంలో చింతల్ డివిజన్ పరిధి హెచ్‌ఎంటి కాలనీలోని శ్రీలక్ష్మివేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగాణంలో కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన కార్తీకమాస వనభోజన మహోత్సవ సమ్మేళనానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదవ కులస్థులు వర్గ విభేదాలకు తావివ్వకుండా ఐక్యతతో ముందుకు కొనసాగాలని సూచించారు. బిసిగా రానున్న రోజుల్లో తెలుగురాష్ట్రాలలో సత్తాచాటాలని కోరారు. ఇంతటి ఆహ్లాద వాతావరణంలో యాదవ కులస్తులను ఒకచోటికి చేర్చిన నిర్వాహకులను ఆయన అభినందించారు. కుత్బుల్లాపూర్ గోకుల యాదవ సంఘం అధ్యక్షుడు ఎల్.వెంకట్‌రావు మాట్లాడుతూ కుత్బుల్లాపూర్‌లో గోకులం చాలాపటిష్టంగా వుందన్నారు. సభా ఆవరణలో ఆర్.ఎస్.సి ఆసుపత్రి చింతల్ ఆధ్వర్యంలో ఆసుపత్రి డైరెక్టర్లు డా.రమేశ్, డా.విజయభారతి యాదవ్‌ల ఆధ్వర్యంలో ఉచిత వైద్యపరిక్షలు నిర్వహించి మందులు పంపిణీచేశారు. వన భోజనాలలో పిల్లలు, పెద్దలు ఆటపాటలు, క్రీడలతో సందడిచేశారు. కార్యక్రమంలో సంఘ గౌరవ అధ్యక్షులు రాజశేఖర్‌యాదవ్, కార్యనిర్వాహక అధ్యక్షులు కె.శ్రీనివాస్‌యాదవ్, ప్రధాన కార్యదర్శి తిరుమలరాజు యాదవ్ ప్రతినిధులు అడ్వకేట్ మాల్యాద్రియాదవ్, బెనర్జియాదవ్, సుబ్బారావు యాదవ్, గాజుల శ్రీనివాస్‌యాదవ్, బిజెపి నేత జె.కె.శేఖర్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## వేదాంత వర్ధిని కళాశాలలో పూజలు

**కంటోన్మెంట్, నవంబరు 2 ప్రభాతవార్త:** కార్తీక మాసం క్షీరబ్ది ద్వాదశిని పురస్కరించుకొని ఓల్డ్‌ఎయిర్‌పోర్ట్‌లోని శ్రీవేంకటేశ్వర వేదాంతవర్ధిని సంస్కృతిక కళాశాలలో నిర్వహించిన గణపతి పూజలకు కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రుద్రాభిషేకం, సుదర్శన హోమం, తులసీ దామోదర కళ్యాణంవంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జనసేన అధ్యక్షుడు,హిమయత్ నగర్ టీటీడి అధ్యక్షుడు శంకర్ గౌడ్, ప్రిన్సిపాల్ బానోతు సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు గ్రౌండ్‌లో వాకర్స్‌కు ప్రత్యేక వసతులు ఏర్పాటు చేయాలి

**గోషామహల్, నవంబరు 2 ప్రభాతవార్త:** దశాబ్దల నుంచి గోషా మహల్ పోలీస్ గ్రౌండ్‌లో ప్రజలు ఉదయం, సాయంత్రం వాకింగ్ చేయడం జరుగుతుందని గోషామహల్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్య క్షుడు, బిజెపి నేత గోపాల్‌జీ అన్నారు. ఆదివారం పోలీసు గ్రౌండ్‌లో జాతీయ పతకాలను పట్టుకుని గ్రౌండ్స్‌లో వాకర్స్ కోసం ప్రత్యేక వసతులు ఏర్పాట్లు చేయాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోషామహల్ పరిసర ప్రాంతాల ప్రజలకు పోలీస్ గ్రౌండ్‌లో వాకింగ్‌కు ప్రత్యేక వసతులు ఏర్పాటు చేసే విధంగా సంబం ధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డిజిపిలకు విజ్ఞప్తి చేశారు. చిన్నపిల్లల పార్క్, వాకింగ్ ట్రాక్, జీమ్ వాకింగ్ చేయడం కోసం ప్రత్యేక ట్రాక్ ఏర్పాటు చేయాలని విన్నవిం చినట్లు తెలిపారు. 33 ఏకరాల ప్రభుత్వ స్థలంలో 21 ఎక రాలు ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణానికి ఇచ్చినట్లు తెలిపారు. మిగతా 11 ఎకరాల స్థలాన్ని పోలీస్ విభాగం ఆధీనంలో ఉంది. పోలీసు గ్రౌండ్‌ను ఉస్మానియా ఆసుపత్రి కొత్త భవన నిర్మాణానికి ఇవ్వడం వల్ల వాకింగ్ వచ్చే ప్రజలకు ఇబ్బందులు తప్పడంలేదన్నారు. అదేవిధంగా పోలీసు లకు కేటాయించిన స్థలంలో చిన్నపిల్లల పార్క్,వాకింగ్ ట్రాక్, వాలీ బాల్, కబడ్డి, టెన్నిస్ కోర్టును ఏర్పాటు చేయాలని ప్రజలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు భగవాన్, టి. సంజయ్, పరాచిజైన్, కిషన్‌రాజ్ పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్‌లో బిజెపి ప్రచారం

**జూబ్లీహిల్స్, నవంబరు 2, ప్రభాతవార్త:** బీజేపీ ప్రచార జోరు పెంచింది. బీజేపీ నేతలు ఆదివారం రాత్రి జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని పలుడివిజన్లలో ప్రచారాన్ని పెంచాయి. ఇందులో భాగంగా రహమత్‌నగర్ డివిజన్‌లో పార్టీ అధ్యక్షుడు రామచంద్రరావు, షేక్‌పేటలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, వెంగళ్‌రావు నగర్ డివిజన్‌లో ఏపీ అధ్యక్షుడు మాధవన్‌లు ప్రచారాన్ని నిర్వహించారు. బీజేపీ అభ్యర్థికి ఓటు వేయాలంటూ కోరారు.



సమావేశంలో మాట్లాడుతున్న బిఎస్పి అగ్రనేతలు

# స్థానిక సంస్థల్లో సత్తా చాటుదాం

## అధికారంలోకి వస్తేనే సమన్యాయం

## బిఎస్పి రాష్ట్ర ఇన్చార్జ్ అత్తర్‌సింగ్‌రావు

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, నవంబరు 2, ప్రభాతవార్త :** బిఎస్పి అధికారంలోకి వస్తేనే పేద వర్గాలకు సమన్యాయం జరుగుతుందని ఆ పార్టీ రాష్ట్ర ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్సీ అత్తర్‌సింగ్‌రావు అన్నారు. డబ్బులతో గెలుపొందిన ఎమ్మెల్యేలు, ఎంపీలు ధనవంతులకే న్యాయం చేస్తున్నారని ఆరోపించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఎస్పి పోటీ చేసి సత్తా చాటుకోవాలని కార్యకర్తలకు సూచించారు. ఆదివారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోయిన చంద్రశేఖర్ ముదిరాజ్ అధ్యక్షతన తాండూరు పార్టీ ఆఫీసులో నిర్వహించిన ముఖ్య కార్య కర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. అణగారిన వర్గాలకు, జాతులకు సమన్యాయం కోసం బీఎస్పీ నిర్విరామ పోరాటం చేస్తుందని అత్తర్‌సింగ్ రావు స్పష్టం చేశారు. బడుగు బలహీనవర్గాల ఓట్లను కొనుగోలు చేస్తామనే అభిప్రాయం ధనికవర్గాల్లో నెలకొందని, దాన్ని తుడిచి వేస్తామని హెచ్చ రించారు. ఓటర్లను కొనుగోలు చేయడమంటే సంతలో పశువులనుకున్నారా.. అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. పేదలకు సంక్షేమ పథకాలు ఎరగావేసి ధనికులు అధికారం చేపడుతున్నారని మండిపడ్డారు. రాబోయే రోజుల్లో ధనికులకు ఓటు వేయరాదని అత్తర్‌సింగ్ పిలుపునిచ్చారు. లేకుంటే అట్టడుగువర్గాలు బానిసలుగా మారే ప్రమాదం ఉంటుందన్నారు. బహుజనులు బిఎస్పి ద్వారా చట్టసభలకు వెళ్లాల్సిన అవసరం ఏర్పడిందని గుర్తు చేశారు. ఈ దేశం బాగుపడాలంటే మెజారిటీగా ఉన్న బిసిలలో మరింత రాజకీయ చైతన్యం రావాలని అన్నారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి బిసిలకు మోసం జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. కలేకర్ కమిషన్, మండల్ కమిషన్‌లను అమలు చేయకుండా ప్రభుత్వాలు అడ్డుపడ్డాయని విమర్శించారు. బిఎస్పి వ్యవస్థాపక అధ్యక్షుడు కాన్షీరామ్ మండల్ కమిషన్‌పై అప్పటి విపి సింగ్ సర్కార్‌పై ఎనలేని పోరాటం చేశారని గుర్తు చేశారు. ఢిల్లీలో 40 రోజుల పాటు ఆయన ధర్నా చేశారని, నిత్యం పెద్ద సంఖ్యలో జైల్‌భరో కార్యక్రమం చేపట్టారని తెలిపారు. ఆయన పోరాట ఫలితమే ఆర్టికల్ 340 ద్వారా మండల్ కమిషన్ అమలు చేశారని గుర్తు చేశారు. ఇప్పుడు బిసిలు 27 శాతం రిజర్వేషన్లను అనుభవిస్తున్నారని తెలిపారు. కేవలం ముగ్గురు ఎంపీలతోనే మూడు ప్రధానమైన డిమాండ్లను సాధించిన ఘనత కాన్షీరామ్‌కే దక్కిందని కొనియాడారు. 79 ఏండ్లలో వందలాది మంది ఎంపిలు ఉన్న రాజకీయ పార్టీలు బిసిలకు న్యాయం చేయలేదని విమర్శించారు. పేదవారికి రాజ్యాధికారం దక్కే దిశగా బిఎస్పి పోరాడుతుందని, కార్యకర్తలు జనంలోకి వెళ్లి మద్దతు కూడగట్టాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో పార్టీ కేంద్ర సమన్వయకర్త సురేష్ ఆర్య, రాష్ట్ర సమన్వయకర్త దాగిళ్ల దయానందరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు బోయిన చంద్రశేఖర్ ముదిరాజ్, ప్రభుకుమార్, జిల్లా అధ్యక్షుడు తలారి నరేందర్, ఉపాధ్యక్షుడు బాల్‌రాజ్, ఇన్చార్జ్ సయ్యద్ ఆమేర్, ప్రవీణ్‌కుమార్, సాయికుమార్ ముదిరాజ్, అంజాద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రోటోకాల్ పాటించని అధికారులను నిలదీస్తాం

## తప్పు దొర్లితే సహించేది లేదు

## అధికారులపై చర్యలకు బిజెపి డిమాండ్



సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి నాయకులు

**రంగారెడ్డి, నవంబరు 2, ప్రభాతవార్త :** మంచాల మండల బిజెపి పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు నూకం రాజు ముదిరాజ్ మాట్లాడుతూ ఆరుట్లలో జరిగే బుగ్గ రామలింగేశ్వరస్వామి జాతర వాల్ పోస్టర్‌లో మండలి సభ్యుడు ఎం.ఎల్.సి ఏ.వెంకటనారాయణ రెడ్డి ఫొటో లేకపోవడంను అధికారుల వైఫల్యంగా భావిస్తున్నామని అన్నారు. అధికారులు ప్రోటోకాల్ పాటించకుండా అధికారిక కార్యక్రమాన్ని పార్టీ కార్యక్రమంగా నిర్వహించడంపై అధికారులకు ఫిర్యాదు చేస్తామని అన్నారు. అధికారికంగా జరగాల్సిన ఏ కార్యక్రమాన్నైనా పార్టీలకు అతీతంగా నిర్వహించాలని అన్నారు. మునుముందు ఇలాంటి తప్పులు దొరలకుండా అధికారులు జాగ్రత్త వహించాలని మరోసారి ఇలాంటి తప్పు దొర్లితే సహించేది లేదని అధికారులను అధికార పార్టీ నాయకులను నిలదీస్తామని హెచ్చరించారు. అధికారం అనేది ఏ పార్టీకి కూడా శాశ్వతం కాదని గుర్తు చేశారు. నిరంకుశ పాలనకు ప్రజలు గత శాసన ఎన్నికల్లో ఎలా బుద్ధి చెప్పారు. ఆ ఫలితాలను చూసి కాంగ్రెస్ ప్రభుత్వం గుణపాఠం నేర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మారగొని శ్రీశైలం, పాండాల జంగయ్య, చివురల పాండు, ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ రెడ్డి, సీనియర్ నాయకులు రాజేందర్ రెడ్డి, ప్రకాష్ గుప్త తదితరులు పాల్గొన్నారు.

## పౌరాణిక కళాకారుడు రాజయ్య గౌడ్ మృతి

**నందిగామ, నవంబరు 2, ప్రభాతవార్త :** నందిగామ మండలం వెంకమ్మగూడ కాంగ్రెస్ సీనియర్ నేత బుయ్యని వీరేందర్ గౌడ్ తండ్రి రాజయ్య గౌడ్ (72)మృతి చెందారు. పౌరాణిక రంగంలో పల్లె సంస్కృతికి జీవం పోసిన రాజయ్య గౌడ్ మృతి చెందారన్న సమాచారం తెలిసిన మహబూబ్నగర్ ఎమ్మెల్సీ ఎన్ నవీన్ కుమార్ రెడ్డి వెంకమ్మ గూడకు చేరుకొని రాజయ్య భౌతిక కాయంపై పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. సంతాపం తెలిపిన వారిలో ఉమ్మడి మండలాల మాజీ జెడ్పిటిసి శ్యాంసుందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ ఎం శివశంకర్ గౌడ్, మాజీ జెడ్పి వైస్ చైర్మన్ ఈట గణేష్, చేగూరు సింగిల్ విండో చైర్మన్ జి అశోక్, ధరూరు సతీష్ పాటిల్, జంగిల్ కుమార్ తదితరులు ఉన్నారు.

## నిషేధిత భూముల వివరాలు ఇవ్వండి

**నందిగామ, నవంబరు 2 ప్రభాతవార్త :** నందిగామ మండల పరిధిలోని చేగూరు గ్రామంలో ఉన్న నిషేధిత భూములకు సంబంధించిన పూర్తి వివరాలు ఇవ్వాలని టిడిపి పోలిట్ బ్యూరో సభ్యుడు, షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులు సమాచార హక్కు చట్టం ద్వార నందిగామ తహసీల్దార్ కార్యాలయంలో శనివారం దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. చేగురు గ్రామంలో ఏర్పాటైన కన్హాశాంతి వనంలో నిషేదిత భూములు ఉన్నాయనే అభియోగాలు ఉన్నాయని ఎమ్మార్వోకు ఇచ్చిన దరఖాస్తులో పేర్కొన్నారు. కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీ హయాంలో గ్రామాల్లో పర్యటించినప్పుడు స్మశాన వాటికలు, గైరాన్ భూములు, సీలింగ్, భూధాన్, అసైన్డ్ భూములు ఉండేవని ఆ భూములు ఆక్రమణలకు గురయ్యాయని ప్రజలు ఆరోపిస్తున్నారని విచార వీలువిచ్చారు. అంతేకాకుండా చెరువులు, కుంటలు, వాగులు, అసైన్డ్, భూదాన్, ఇనాం దస్తు గర్ధా భూములు కన్హా శాంతి వనంలో ఉన్నట్లయితే సమాచార హక్కు చట్టం ద్వారా తెలియజేయాలని కోరారు.



బక్కని నర్సింహులు.

## రాయితీపై రుణాలు..

**శంకర్‌పల్లి, నవంబర్ 02, ప్రభాతవార్త :** వినియోగదారులు గోల్డ్ లోన్ ను సద్వినియోగం చేసుకోవాలని హెచ్ డి ఎఫ్ సి బ్యాంక్ మేనేజర్ షకీల్ అన్నారు. శంకర్‌పల్లి శాఖలో వినియోగదారులకు బ్యాంకు బంగారం తాకట్టు సేవలను ప్రారంభించి మాట్లాడారు అతి తక్కువ వడ్డీతో బంగారం పై రుణాలు అందజేయడం జరుగుతుందని ఈ అవకాశాన్ని శంకర్ పల్లితోపాటు పరిసర గ్రామాల ఖాతాదారులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది రాకేష్ గౌడ్, సతీష్, నీరజ్, భారత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయ విస్తరణకు భూమిపూజ

◆ వైఖానస ఆగమశాస్త్రసోక్తంగా నిర్మాణం

◆ రూ.110కోట్లతో ఆలయ అభివృద్ధి

◆ త్వరలో ప్రారంభం కానున్న అభివృద్ధి పనులు



శ్రీవారి ఆలయ విస్తరణ పనులకు భూమిపూజ చేస్తున్న దృశ్యం

**కొడంగల్, నవంబరు 2, ప్రభాతవార్త :** పేదల పెన్నిధిగా పేరుగాంచి రెండవ తిరుపతిగా వెలుగొందుతున్న కొడంగల్ శ్రీమహాలక్ష్మీ వేంకటేశ్వరస్వామి ఆలయ విస్తరణకు ధర్మకర్తలు ఆదివారం భూమిపూజ చేశారు. తిరుమల తిరుపతి దేవస్థానం వైఖానస ఆగమ శాస్త్ర ముఖ్య సలహాదారులు దివంగత సందర వరధ భట్టాచార్యుల కుమారులు కొడంగల్ శ్రీవారి ఆలయ పునఃనిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు. వైఖానస ఆగమ శాషోక్తంగా ఆలయ నిర్మాణానికి తెలంగాణా ప్రభుత్వం ముందుకు వచ్చింది. రూ.110కోట్ల వ్యయంతో అభివృద్ధి చేయనున్నట్లు ఆలయ ధర్మకర్తలు తెలిపారు. తెలంగాణా దేవాదాయశాఖ తిరుమల తిరుపతి దేవస్థానం అధ్వర్యంలో అభివృద్ధి పనులు జరుగుతాయి. 2 ఏళ్ళలోపు ఆలయ విస్తరణ అభివృద్ధి పనులు పూర్తి చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు, వాస్తు నిపుణులు ప్రణాళికలు సిద్ధం చేశారు. ఆలయాన్ని అభివృద్ధి చేసిన అనంతరం ఈ ప్రాంతం పర్యాటకంగా, ఆధ్యాత్మికంగా ఉపాధిపరంగా ముందుకు వెళ్తుందని అధికారులు తెలిపారు. ఆలయఅభివృద్ధికి ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవ



మాడ వీధుల్లో ఊరేగుతున్న శ్రీవారు

తీసుకున్నారు. ఆలయాన్ని విస్తరించి మౌలిక సదుపాయాలు కల్పిస్తారు. తిరుమల తరహాలో వైఖానస ఆగమ శాస్త్రోకంగా అభివృద్ధి చేస్తారు. క్యూలైన్, కళ్యాణ మంటపం, కళ్యాణకట్ట, పూజా మందిరాలు, వసతిగదులు, స్నానఘట్టాలు, మరుగుదొడ్లు, పార్కింగ్, పుష్కరిణి, ప్రసాదం కౌంటర్లు తదితరవాటికి నూతన భవనాలు నిర్మిస్తారు. శ్రీవారి ఉత్సవాలు, బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఉత్సవమూర్తుల ఊరేగింపు కోసం మాడ వీధులను ఏర్పాటు చేస్తారు. దేవాలయ పునరుద్దరణ పనుల్లో భాగంగా వివిధ పనులకు సంభందించిన నక్షలను సిద్దంచేశారు. కొడంగల్ శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయాన్ని తిరుమల తరహాలో అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం సిద్దంగా ఉంది. 8736 గజాల స్దలం సేకరించి అన్ని వసతులు, సౌకర్యాలతో అభివృద్ధి చేయనున్నారు. ఆలయ విస్తరణలో భాగంగా ఇండ్లు కోల్పోతున్న వారికి ప్రత్యేక ప్యాకేజీతో పరిహారం చెల్లిస్తున్నారు. భూమిపూజ



శంకర్‌పల్లిలో ఆడపడుచులు కుంకుమార్చన కార్యక్రమం

కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు నందారం శ్రీనివాస్, రత్నం, ప్రశాంత్, రాజు, మధు, మాజీ ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్, మున్సిపల్ మాజీ వైస్‌చైర్మేన్ ఉసారాణీ, మాజీ కౌన్సిలర్‌లు మధుసుదన్‌యాదవ్, శంకర్ నాయక్, ఈఓ రాజేందర్‌రెడ్డి, లయన్స్‌క్లబ్ అధ్యక్షులు, సామాజిక కార్యకర్త మురారి వశిష్టతో పాటు పట్టణవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**ఆలయంలో ఘనంగా కౌశిక ద్వాదశి వేడుకలు :** కొడంగల్ శ్రీవేంకటేశ్వరస్వామివారి ఆలయంలో ఆదివారం ఉదయం కౌశిక ద్వాదశి ఆస్దానం నిర్వహించారు. శ్రీ ఉగ్ర శ్రీనివాసమూర్తి ఉభయ నాంచారులతో కలిసి మాడ వీధుల్లో ఊరేగారు. శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని ఆస్దాన మండపంలో వేంచేసి పురాణ పఠనంతో ఆరాధించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

## భక్తిశ్రద్ధలతో దేవాలయాల ప్రతిష్టా సన్నాహాలు

### వేదమంత్రాలు, భక్తి నృత్యాలతో ఉత్సాహ కార్యకలాపాలు

**శంకర్‌పల్లి, నవంబరు 02, ప్రభాతవార్త :** శంకర్‌పల్లి మండలం పరిధిలోని కొండకల్ గ్రామ గ్రామంలో నూతనంగా శ్రీ మల్లన్న, బీరప్ప, కొండపోచమ్మ దేవాలయాలను గ్రామ కురుమ సమాజం శ్రద్ధగా, భక్తితో ప్రతిష్టాపన చేస్తున్నారు. ఆదివారం దేవతల విగ్రహాలకు వేదపండితుల సాన్నిధ్యంలో ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. వేద మంత్రోచ్చారణలతో, మంగళ వాయిద్యాలనాదంతో ఆప్రాంతం ఆధ్యాత్మిక వాతావరణంలో మునిగి



భక్తి నృత్యాలతో ఉత్సాహ కార్యకలాపాలు

పోయింది. ఉదయం ప్రారంభమైన పూజా కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, యువత, దాతలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. సుమారు 200 మంది ఆడపడుచులు కుంకుమార్చన కార్యక్రమంలో పాల్గొని భక్తి శ్రద్ధలతో



ఎదులాబాద్ గోదామన్నార్‌నాయకస్వామి ఆలయంలో సుదర్శనహోమం నిర్వహిస్తున్న భక్తులు

దేవతలను సత్కరించారు.

ఈ కార్యక్రమం సందర్భంగా గ్రామమంతా పండుగ వాతావరణం నెలకొంది. అత్యంత ఆకర్షణగా తిరుపతి విజయోత్సవాల్లో ప్రసిద్ధి చెందిన భక్తి గాయకుడు సతీష్ పంతులు తన ఆధ్యాత్మిక గీతాలతో, నృత్య ప్రదర్శనలతో భక్తులను అలరించారు.

ఆయన భక్తి గానాలు అక్కడి వాతావరణాన్ని మరింత భక్తిరసమయం చేశాయి. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. భక్తులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని, సామూహిక భోజనాన్ని నిర్వహించారు. సాయంత్రం చండి యాగం వేదపండితుల ఆధ్వర్యంలో సంప్రదాయంగా జరగగా, వేద మంత్రాలతో వాతావరణం మార్మోగిపోయింది. గ్రామ కురుమ సంఘ పెద్దలు మాటాడుతూ మల్లన్న, బీరప్ప, కొండపోచమ్మ దేవాలయాల నిర్మాణం మన గ్రామ గౌరవం. గ్రామంలోని ప్రతి కుటుంబం ఈ ప్రతిష్ట కార్యక్రమానికి తమ వంతు సహకారం అందిస్తోంది. నేడు జరిగే విగ్రహ పత్రిష్టాపన కార్యక్రమంలో అందరు పాల్గొనాలని తెలిపారు.

## ఎదులాబాద్‌లో ఘనంగా సుదర్శన హవనం

**ఘట్‌కేసర్, నవంబరు 02, ప్రభాతవార్త :** ఘట్‌కేసర్ మున్సిపల్ ఎదులాబాద్‌లోని శ్రీగోదాసమేత రంగమన్నార్‌నాయకస్వామి దేవస్థానంలో ఆదివారం సుదర్శనహవనం ఘనంగా నిర్వహించారు. లోకకళ్యాణార్థం ప్రతినెలా మొదటి ఆదివారం ఆలయంలో ధర్మకర్తలు సుదర్శన హవనం జరుపుతున్నారు.

తిరువడందెం పొరెత్తి వంశపారంపర్య ధర్మకర్తల వేదమంత్రోచ్చారణాల మధ్య ఆలయంలో హైదరాబాద్ నగరం నుంచి విచ్చేసిన పలువురు దంపతులు భక్తితో హోమంలో పాల్గొన్నారు. స్వామి దర్శనానికి భక్తులు భారులు తీరి దర్శించుకొని పూజలు చేశారు. అనంతరం ధర్మకర్తలు భక్తులకు తీర్థ ప్రసాదాలు, అన్నప్రసాద వితరణ చేశారు.

# అంటరానితనం, సామాజిక అణచివేత నిర్మూలనకు అంబేద్కర్ కృషి



అంబేద్కర్‌కు నివాళులు అర్పించి మాట్లాడుతున్న మాజీ వార్డుసభ్యులు శ్రీనివాస్‌గౌడ్

**ఘట్‌కేసర్, నవంబరు 2, ప్రభాతవార్త :** ఎస్‌సీ, ఎస్‌టీ, మైనారిటీ, బీసీ, అగ్రవర్ణాలోని పేదలు కలిస్తే బహుజన రాజ్యాధికారం సిద్దిస్తుందని అవుషాపూర్ మాజీ వార్డుసభ్యులు బొడిగె శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. ఘట్‌కేసర్ పట్టణంలో ఆదివారం ప్రబుద్ధభారత్ ఇంటర్నేషనల్ సంస్థ ఆధ్వర్యంలో అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని ప్రజలలోకి తీసుకువెళ్లడానికి 238వ వారం నిత్యపూల మాళ కార్యక్రమం నిర్వహించారు. బీఆర్ఎస్‌పార్టీ మండల కార్యదర్శి బొడిగె శ్రీనివాస్‌గౌడ్ విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాళ వేసి నివాళులు అర్పించారు. పిబిఐ మేడ్చల్ జిల్లా సమన్వయకర్త ఎం.అరుణ్‌కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ అందించిన స్పూర్తితో ప్రతిఒక్కరూ సామాజికస్పృహను కలిగి ఉండి రాజ్యాంగ పరిరక్షణకు కృషి చేయాలన్నారు. ప్రపంచంలోనే అత్యంత ప్రజాస్వామిక దేశం భారతదేశమని దేశంలో సామాజిక అణచివేత, అంటరానితనం నిర్మూలనకు అంబేద్కర్ ఎంతగానో కృషి చేశారని కొనియాడారు. అనంతరం రాజ్యాంగ పీఠికపై అందరూ ప్రమాణం చేశారు. నవంబర్ 4న భారత రాజ్యాంగ పరిషత్తులో అంబేద్కర్ రాజ్యాంగ ముసాయిదా రాష్ట్రపతి డాక్టర్ బాబు రాజేంద్రప్రసాద్‌కు సమర్పించి 77 సంవత్సరాలు గడుస్తున్న సందర్భంగా భారత రాజ్యాంగం రూపొందించడానికి అంబేద్కర్ చేసిన కృషిని అరుణ్‌కుమార్ గుర్తు చేశారు. ఈకార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు మేకల దాసు, బండారు రాందాసు, కె.సత్యం, రాజేశ్‌కుమార్, సురేశ్‌గౌడ్, జగదీష్, రాజు, అంజయ్య, శ్రీరామ్, కృష్ణంరాజు, సంతోష్, ఆనంద్, నిఖిల్, విష్ణు, శివకృష్ణ, ముఖేశ్, లలిత్ ప్రసాద్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# దళారులను నమ్మి మోసపోవద్దు

## ..రైతులకు గిట్టుబాటు ధర కల్పించి రారాజులుగా చేయడమే లక్ష్యం

## .....కోటపల్లి మార్కెట్ కమిటి చైర్మెన్ జి.అంజయ్య



పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న చైర్మెన్

**పెద్దేముల్, నవంబరు 2, ప్రభాతవార్త:** దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని, రైతు సంక్షేమం కోసం అహర్నిశలు కృషిచేస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్‌ప్రభుత్వమని కోటపల్లి మార్కెట్ కమిటి చైర్మెన్ జి.అంజయ్య అన్నారు. ఆదివారం పెద్దేముల్ మండలం మారెపల్లిలో సీసీఐ అధ్వర్యంలో సుమిత్ర, మంగళం జిన్నింగ్ మిల్లులలో ఎఎంసి వైస్ చైర్మెన్ ఎస్.నారాయన్‌రెడ్డితో కలిసి పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించి వారిని రారాజులుగా చేయడమే సిఎం రేవంత్ సర్కార్ లక్ష్యమని అన్నారు. దళారుల దోపిడిని అరికట్టేందుకు ప్రభుత్వం పత్తి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. గత ఏడాది రైతుల కంటే ఎక్కువ దళారులే పత్తి విక్రయాలు చేసారని అన్నారు. కాని ఈ సారిఅలాంటి పొరపాట్లు జరగకుండా కపాస్ కిసాన్ యాప్‌ను ప్రభుత్వం తీసుకొచ్చిందని అన్నారు. సబ్బండ వర్గాల సంక్షేమమే ప్రజాప్రభుత్వ ముఖ్య ఉద్దేశమనిఅన్నారు. ప్రభుత్వం సీసీఐ ద్వారా ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాలలోనే రైతులు పత్తిని విక్రయించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కోటపల్లి మార్కెట్ కమిటి ఇంచార్జ్ కార్యదర్శి ఫసియుద్దిన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొమ్ము గోపాల్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యాక్షులు ఎల్లారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పెండ్యాల ప్రవీన్ కుమార్ గుప్తా, యువనాయకులు రుద్రారం మహిపాల్‌రెడ్డి, ఎస్.శ్రీనివాస్‌రెడ్డి, సొసైటి డైరెక్టర్ ఉప్పరి మల్లేశం, మార్కెట్ కమిటి డైరెక్టర్లు హరిసూధన్‌రెడ్డి, ఎక్బాల్, అక్బర్, నాయకులు కోటపల్లి బందెన్న, చిత్రశేఖర్, విఠల్‌గౌడ్, డివై నర్సిములు, మైపూస్, చిట్టెపు రాఘవేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



నిరసన దీక్షలో మాట్లాడుతున్న కెడిపి, జెఏసి నాయకులు

## విద్యా సంస్థల తరలింపును వెనక్కి తీసుకోవాలి

### కెడిపి, జేఏసీ అధ్వర్యంలో కొనసాగుతున్న నిరసన దీక్షలు

**కొడంగల్, నవంబరు 2, ప్రభాతవార్త :** విద్యా సంస్థల తరలింపు ఆలోచనను ప్రభుత్వం వెనక్కి తీసుకునే వరకు నిరసన దీక్షలు కొనసాగిస్తామని కెడిపి, జేఏసీ కోకన్వీనర్‌లు ఒంటి సురేష్‌కుమార్, ఎర్రన్‌పల్లి శ్రీనివాస్, భీంరాజ్‌లు అన్నారు. కెడిపి, జేఏసీ అధ్వర్యంలో కొడంగల్ అంబేద్కర్ చౌరస్తాలో చేపట్టిన నిరసన దీక్ష ఆదివారం రెండవ రోజు సజావుగా సాగింది. ఆటాపాటలతో నిరసన దీక్షను కొనసాగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెడికల్ కళాశాల, సమీకృత గురుకుల పాఠశాలల భవన నిర్మాణాలతో పాటు అదనపు ప్రభుత్వ కార్యాలయాలు కొడంగల్‌లోనే నిర్మించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కోరారు. మెడికల్ కళాశాల, సమీకృత గురుకుల పాఠశాల భవన నిర్మాణాలకు కొడంగల్‌లో శంకుస్దాపన చేసి, పనులు ప్రారంభించిన రాష్ట్ర ప్రభుత్వం లగచర్ల, హకీంపేటలకు తరలించడం వెనుక దాగిఉన్న అంతర్యమేంటని స్పష్టం చేయాలని వారు డిమాండ్ చేశారు. కొడంగల్‌లో అభివృద్ధి పనులు చేపట్టకపోతే భవిష్యత్తులో కొడంగల్ మరింత వెనుకబాటుకు గురవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఏళ్ళ తరబడి వెనక్కి నెట్టివేయబడిన కొడంగల్‌ను అభివృద్ధి పథంలో నడిపిస్తానని అనేక మార్లు వాగ్దానం చేసిన సీఎం రేవంత్‌రెడ్డి ప్రస్తుతం కొడంగల్‌ను పట్టించుకోకపోవడానికి గల కాణమేంటో అర్దం కావడం లేదన్నారు. శంకుస్దాపనలు చేసిన చోటనే మెడికల్ కళాశాల, సమీకృత గురుకులాల భవన నిర్మాణాలు కొనసాగించేదాకా కెడిపి, జేఏసీ పోరాటాన్ని ఉధృతం చేస్తామన్నారు. నిరసన దీక్షకు మద్దతుగా సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు పీర్ మహమ్మద్, సిఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బుస్స చంద్రయ్య మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో యు.రమేష్‌బాబు. మాసాని వెంకటయ్య, ప్రవీణ్, జానపద కళాకారులు బాలు, సాయిలు, రాజు తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ వినియోగదారుల దినోత్సవం

### ..ఫిర్యాదుల స్వీకరణ..శామీర్‌పేట ఏడిఈ అశోక్‌రావు

**శామీర్‌పేట, నవంబరు 2, ప్రభాతవార్త :** విద్యుత్ వినియోగదారుల దినోత్సవాన్ని పురస్కరించుకుని శామీర్‌పేట విద్యుత్ సబ్ డివిజన్ కార్యాలయ ప్రాంగణంలో సోమవారం ఉదయం 10గంటలకు విద్యుత్ వినియోగదారుల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు వినియోగదారులు తమ సమస్యలను ఫిర్యాదు రూపంలో తెలియజేయవచ్చని, దీన్ని సద్వినియోగం చేసుకోవాలని శామీర్‌పేట్ విద్యుత్ సబ్ డివిజన్ ఏడిఈ అశోక్‌రావు కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శామీర్‌పేట, మూడుచింతలపల్లి మండలాల విద్యుత్ వినియోగదారులు తమ సమస్యలు ఉంటే ఫిర్యాదు రూపంలో తెలియజేయాలని అన్నారు. విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి ఎల్లపుడు విద్యుత్ అధికారులు, సిబ్బంది కట్టుబడి ఉంటారని, మెరుగైన, సమర్ధవంతమైన సేవలు అందించే దిశగా నిరంతరం కృషి చేస్తామని అన్నారు. విద్యుత్ వినియోగదారులు ఇట్టి సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యుత్ సమస్యలు ఉన్న వారు శామీర్‌పేట విద్యుత్ సబ్‌డివిజన్ ఆఫీస్‌కు వచ్చి పరిష్కరించుకోవాలని ఏడిఈ అశోక్‌రావు సూచించారు. అయితే సోమవారం ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు విద్యుత్ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా ఈ సమావేశం ఉంటుందని వినియోగదారులు పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

# ఆరు గ్యారంటీలు పక్కాగా అమలు చేస్తున్నాం

శామీర్‌పేట, నవంబరు 2, ప్రభాతవార్త జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహనిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డితో శామీర్‌పేట ఉమ్మడి మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొని ప్రచారం చేశారు. ఆదివారం శామీర్‌పేట ఉమ్మడి మండలం నుంచి నగరంలోని జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో పాల్గొనటానికి శామీర్‌పేట మండలం అలియాబాద్ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు తుంకి రమేశ్, జిల్లా ఆర్టీఏ మెంబర్ బి.జైపాల్‌రెడ్డి, మేడ్చల్ ఎఎంసి చైర్మన్ బి.నర్సింలుయాదవ్‌లు, రాష్ట్ర హాజ్‌కమిటీ మెంబర్ ఎండి ముజీబుద్దీన్ పలువురు నాయకులు పాల్గొని కాంగ్రెస్ అభ్యర్థి నవీన్‌యాదవ్‌ను గెలిపించాలని ప్రచారం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు చెప్పిన విధంగా ఆరు గ్యారంటీ పథకాలు పక్కాగ అమలు చేస్తుందని కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని ప్రచారం చేస్తూ వారు కోరారు. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డితో కలిసి రహమత్‌నగర్ డివిజన్‌లో కాంగ్రెస్ నాయకులు ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు కాంగ్రెస్ నాయకులు ఊరడి వెంకటేశ, భూమిరెడ్డి, నవీన్‌రెడ్డి, తుంకి లక్ష్మయ్య, కొమ్ము వినోద్, మునిగొండ నవీన్, పిట్ల నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.



రెవెన్యూ మంత్రి పొంగులేటితో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న అలియాబాద్ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు తుంకి రమేశ్, జిల్లా ఆర్టీఏ మెంబర్ బి.జైపాల్‌రెడ్డి, పలువురు నాయకుల దృశ్యం

## ప్లాస్టిక్ రహిత గ్రామాలు గా కృషి చేయండి

–మహిళా సమాఖ్య సభ్యులకు జిల్లా ప్రాజెక్టు మేనేజర్ రమేష్



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ప్రాజెక్టు మేనేజర్ రమేష్

**కంది, నవంబరు 2, ప్రభాతవార్త:** మండల మహిళా సమైఖ్య సభ్యులు గ్రామాలను ప్లాస్టిక్‌రహిత గ్రామాలుగా చేసేందుకు తమ వంతు కృషి చేయాలని జిల్లా ప్రాజెక్టు మేనేజర్ రమేష్ సూచించారు. మండల కేంద్రమైన కందిలో ఆదివారం మండల మహిళా సమైఖ్య ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా మేనేజర్ రమేష్, ఏపిఎం అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ శివలక్ష్మిలు మాట్లాడుతూ గ్రూపు సభ్యులందరూ పంచ సూత్రాలు పాటించాలన్నారు. ఆర్థిక సంవత్సరంలో 22 కోట్లకు పైగా వివిధ బ్యాంకు రుణాలను మహిళా గ్రూపులకు,వ్యాపారులకు బ్యాంకు రుణాలను అందివడం జరిగిందన్నారు. కోటి మందిని కోటీశ్వరులను చేయడానికి మహిళా శక్తిలో భాగంగా ప్రతి గ్రామ సంఘంలో నాలుగు రకాల గ్రూపుల విభాగాలు, వృద్ధుల, కిశోర బాలిక, కొత్త మహిళా గ్రూపులు ఏర్పాటు చేయాలని సూచించారు. కార్యాలయ సిబ్బంది సీసీలు శశికళ, సంతోష, స్వప్న, ప్రవీణ, పల్లవి, సిఆర్‌పిఎస్‌లు రాధ, సుజాత, మండల సమైఖ్య అధ్యక్షులు పాల్గొన్నారు.

## కళ్యాణోత్సవానికి రావాలని మాజీ మంత్రికి ఆహ్వానం

**ఝరాసంగం, నవంబరు 2, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఝరాసంగంలోని శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి ఆలయంలో కార్తీక మాసంను పురస్కరించుకుని శ్రీ కార్తీక మాస కళ్యాణోత్సవ మహోత్సవ కార్యక్రమాలకు హాజరు కావాలని మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ ఆగమ చంద్రశేఖర్‌రావుకు ఆదివారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హనుమంతరావు పాటిల్ ఆధ్వర్యంలో ఆలయ కమిటీ బాధ్యులు ఆహ్వాన పత్రికను అందజేశారు. కార్యక్రమంలో ఝరాసంగం, న్యాల్‌కల్ మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హనుమంతరావు పాటిల్, బీరేందర్ శ్రీనివాస్‌రెడ్డి, కేతకి ఆలయ కమిటీ చైర్మన్ చంద్రశేఖర్ పాటిల్, ఆలయ ఇఓ శివరుద్రప్ప, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.



## సిర్గాపూర్‌లో బిజెపి నాయకుల అరెస్టు

**సిర్గాపూర్, నవంబరు 2, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన సిర్గాపూర్‌లోని శివాజీ చౌక్ వద్ద హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బిజెపికి,ప్రధాన మంత్రికి వ్యతిరేకంగా అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు నిరసనగా రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులను ఆదివారం సిర్గాపూర్ పోలీసులు అరెస్టు చేశారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి అరుణ్‌రాజ్ శేరికార్,మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ పటేల్,యూత్ అధ్యక్షులు యాదగిరి,ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు గైని రాజు, యువజన ప్రధాన కార్యదర్శి బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## హరీష్‌రావును పరామర్శించిన



: హరీష్‌రావును పరామర్శిస్తున్న ముదిరాజ్ సంఘం సభ్యులు

## మండల ముదిరాజ్ సంఘం సభ్యులు

చిన్నకోడూరు, నవంబరు2, ప్రభాతవార్త :మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు తండ్రి సత్యనారాయణరావు ఇటీవల మృతి చెందగా హైదారాబాద్ కోకాపేటలోని క్రిన్స్ విల్లాస్‌లో ఆయనను మండల పరిధిలోని ఆయా గ్రామాలకు చెందిన ముదిరాజ్ సంఘం సభ్యులు పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.అనంతరం సత్యనారాయణరావు చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, ముదిరాజ్ సంఘం నాయకులు జంగిటి శ్రీనివాస్, మేడికాయల వెంకటేశం, కీసర పాపయ్య, ముత్తయ్య,సందిల్ల భద్రయ్య,యాట రాజేష్, శ్రీనివాస్, మల్లేశం,రాజు, కొంగరి నారాయణ తదితరులు ఉన్నారు.

## వైభవంగా తులసి దామోదర కళ్యాణం



## కార్తీక వనభోజనాలు

**నారాయణఖేడ్, నవంబర్ 2 ప్రభాతవార్త:** నారాయణఖేడ్ పట్టణ శివారులోని నారాయణి షాపింగ్‌మాల్ వారి ఉసిరివనంలో పద్మశాలి మహిళా విభాగం ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం తులసి దామోదర కళ్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఉసిరి చెట్టుకు ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేసి దీపాలు వెలిగించారు. అత్యంత పరమ పవిత్రమైన కార్తీక మాసంలో దీపారాధన చేయడం వలన సర్వ శుభాలు కలుగుతాయన్నారు. అనంతరం కార్తీక వనభోజన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పద్మశాలి పెద్దలు, పద్మశాలి మహిళా విభాగం సభ్యులు పాల్గొన్నారు.

## గుంతలు పూడ్చిన యువకులు....

**పాపన్నపేట, నవంబర్ 2, ప్రభాతవార్త** ః ఎవరో వస్తారని ఎదిరి చూడకుండా సమస్య పరిష్కారం కోసం తమవంతుగా కొడపాక యువకులు ముందుకొచ్చారు. అనుకున్నదే తడువుగా పనులకు శ్రీకారం చుట్టారు, రోడ్డు మరమ్మతు చేశారు.. ఇటీవల కురిసిన వర్షాలకు కొడుపాక నుంచి ఏనే వైపు వచ్చే రహదారిపై గుంతలు ఏర్పడ్డాయి. అట్టి గుంతలను పూడ్చే కార్యక్రమానికి కొడుపాక యువత శ్రీకారం చుట్టారు. ఎవరి కోసం ఎదురుచూడకుండా, యువకులు గడ్డపారలు, గంపలతో గుంతల్లో

# ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**మున్సిపల్ చైర్మన్ మంజుల రాజనర్సు**

**సిద్దిపేట అర్బన్, నవంబరు 2, ప్రభాతవార్త :** ఉచిత వైద్య శిబిరాలు పేదలకు ఎంతో మేలు చేస్తాయని..ఉచిత వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పట్టణ మున్సిపల్ చైర్మన్ కడవేర్గు మంజుల రాజనర్సు అన్నారు. జిల్లా కేంద్రంలోని రైస్‌మిల్లు అసోసియేషన్ భవనంలో ఆదివారం రైస్ మిల్లర్సు అసోసియేషన్, వాసవిక్లబ్ ఆధ్వర్యంలో అగస్త్య హాస్పిటల్స్ హైదరాబాద్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఆమె జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించి మాట్లాడారు. పట్టణ ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించడానికి ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. భవిష్యత్‌లో మరిన్ని సేవ కార్యక్రమాలు నిర్వహించాలని ఆమె కోరారు. ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర కార్యదర్శి గంప శ్రీనివాస్, ఆర్యవైశ్యమహాసభ ప్రతినిధులు అయిత రత్నాకర్, డాక్టర్ మాంకాల నవీన్‌కుమార్, తణుకు అంజనేయులు, సముద్రాల హరినాథ్ తదితరులు మాట్లాడారు. ఉచిత మెగా వైద్య శిబిరంలో 400కు పైగా మందికి 6 రకాల వ్యాధులకు సంబంధించి వైద్యులు ఎస్.రాంకమల్, పి.ప్రవీణ్‌రెడ్డి, వై.వినోద్‌బాబు, రాహుల్, సురేష్,సురేష్‌రెడ్డి సుధాకర్‌రెరెడ్డి వైద్య పరీక్షలు నిర్వహించారు .కార్యక్రమంలో రైస్‌మిల్లర్స్ అసోసియేషన్,



వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్ మంజుల రాజనర్సు

ఆర్యవైశ్యమహాసభ, వాసవిక్లబ్ ప్రతినిధులు పుల్లూరి శివకుమార్, అర్వపల్లి హరికిరణ్, మాంకాల నాగరాణి, హేమలత, గంప కృష్ణమూర్తి, నీరుమల్ల రవీందర్, అంజయ్య, కుమార్, మంజుల, కొమురవెల్లి శేఖర్, విష్ణుమూర్తి, కాశీనాథ్, మాంకాల సంతోష్, పుల్లూరి శరత్, చంద్రశేఖర్, తడకమడ్ల శంకరయ్య, లింగా శ్రీనివాస్, శ్రవణ్, మహేష్ పాల్గొన్నారు.

# మొంథా తుఫాను జాతీయ విపత్తుగా ప్రకటించాలి



సదాశివపేట,మునిపల్లి,నవంబర్ 1(ప్రభాత వార్త) (ప్రభాతవార్త): మెంతా తుఫాను జాతీయ విపత్తుగా పరిగణించి సంగారెడ్డి జిల్లాలో నష్టపోయిన వరి పత్తి రైతాంగానికి ఎకరాకు 30 వేల రూపాయల చొప్పున నష్టపలను చెల్లించాలని బికేఎంయు జిల్లా ఉపాధ్యక్షురాలు ఎం.గంగమ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారుగత వారం రోజులుగా కూరుస్తున్న మెంతు తుఫాన్ వల్ల జిల్లాలోని అనేక మండలాల్లో పత్తి వరి పంటలు పూర్తిస్థాయిలో దెబ్బతిన్నాయి. తడిచిన వరిని అలాగే ప్రతి పంటను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలి పత్తికి కనీస మద్దతు ధర క్వింటాల్ కు 12. వెలు చెల్లించాలి అలాగే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నష్టపోయిన నా రైతాంగానికి అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరారు ఈ తుఫాన్ బీభత్సం వల్ల అనేక గ్రామీణ ప్రాంతంలో ఇల్లు కూలిపోయాయి తినవస్తులు ఆహార పదార్థాలు కొట్టుకుపోయాయి కూలిపోయిన ఇళ్ళను ఇందిరమ్మ పథకం కింద చేర్చి ఇళ్లు నిర్మించాలి ఇవ్వాలి. బాధిత కుటుంబాలకు ఆర పదార్థాలు వస్తువులు ప్రభుత్వం ఉచితంగా అందించాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎండి సాధిక్‌అలీ. శివలిల. బుజమ్మ. సరస్వతీ. రాజమ్మ. దేవిబాయ్ తదితరులు పాల్గొన్నారు .

# తుఫాను బాధితులను రైతులకు ప్రభుత్వం ఆదుకోవాలి

## వెంటనే నష్టపరిహారం చెల్లించాలి

**సంగారెడ్డి బ్యూరో నవంబర్ 2, ప్రభత వార్త:**

మొంథా తుపాన్ రైతులను నిండా ముంచింది. వారం క్రితం రోజుల క్రితం కురిసిన భారీ వర్షంతో ఆరుగాలం శ్రమించిన పంటను నీళ్లపాలు చేసింది. వంట చేతికొచ్చే దశలో తుఫాన్ రూపంలో తన్నుకుపోయింది. కొనుగోలు కేంద్రాల్లో అరబోసుకున్న ధాన్యమంతా తడిపి ముద్దచేసింది. కొంత ధాన్యంను వరదలో కొట్టు కు పోయింది. ఇంకా కోయని వంటలన్నీ నేలరాల్చి, పత్తి పంటకు సైతం అపార నష్టం తెచ్చిపెట్టింది. తుఫాన్ వచ్చి ఇంత నష్టం తెచ్చిన తుఫాన్ బాధిత రైతులను భరోసా ఇచ్చేందుకు, నష్టపోయిన పంటలను అంచనా వేసేందుకు వ్యవసాయాధికారులు పత్తా లేకుండా పోయారని జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన రైతులు ఆరోపిస్తున్నారు. కండ్లముందే దెబ్బతిన్న వంటలు, తడిసిన ధాన్యాన్ని చూసి రైతులు కన్నీరు పెడుతున్నారు. ప్రభుత్వం, అధికారులు కొనుగోళ్లను వేగవంతం చేయకపోవడంతో తుఫాన్ తో తీవ్రంగా నష్టపోయమని రైతులు వాపోతున్నారు. ఇప్పటికైనా నష్టపోయిన పంటలను పరిశీలించి, నష్టపరిహారం అందేలా చూడాలని రైతులు వేడుకుంటున్నారు. సంగారెడ్డి జిల్లాలో ఎక్కువ శాతం రైతులు ప్రధానంగా వరి పంట పై ఆధారపడి రైతులు వ్యవసాయం చేస్తుంటారు. ఈ సీజన్ లో సంగారెడ్డి జిల్లాలో 7 లక్షల 50,వేలు ఎకరాలలో వివిధ రకాల పంటల సాగు చేయగా 1 లక్ష 56 వేల ఎకరాలలో వరి పంటను సాగు చేశారు. జిల్లాలో కొన్ని మండలాలలో వరి కొనుగోలు కేంద్రాలను ప్రజాప్రతినిధు లు, అధికారులు ప్రారంభించినప్పటికీ ఇంక కొన్ని కేంద్రాలలో వరి కొనుగోలు మాత్రం ప్రారంభం కాలేదని ఆయా మండలాలలోని రైతులు ఆరోపిస్తున్నారు. జిల్లాలోని కొన్ని గ్రామాలలో రైతులు కొనుగోలు కేంద్రాల వద్ద దాన్యం అరబోసుకొని ఎప్పుడు కాంట వేస్తారా అని ఎదురుచూస్తున్నారు. తుపాన్ ప్రభావంతో వరి కోతలు నిలిచిపోగా కొనుగోలు కేంద్రాల వద్ద అరబోసుకున్న దాన్యం తడిసి రైతులు ఇబ్బందులు పడుతున్నారు. తుపాన్ ప్రభావంతో వరి, పత్తి పంట దెబ్బతినడంతో ఈసారి కూడా దిగుబడి తగ్గి పూర్తి గా నష్ట పోయారు. కేంద్రాల్లో తడిసిన ధాన్యం అరబెట్టు కోవడం, కొట్టు కు పోయిన ధాన్యం కోసం దిగాలు చెందుతున్నారు. ఈ ఆకాల వర్షానికి నష్ట పోయిన రైతు లకు ప్రభుత్వం పరంగా వచ్చే పరిహారం అందించడం లో ముఖ్య భూమిక పోషించాల్సిన వ్యవసాయ అధికారులు కొన్ని మండలాలలో నిరక్ష ్యల్లం వహిస్తున్నారని ఆయా గ్రామాల రైతుల ఆరోపిస్తున్నారు. ఈ విషయమై జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్ మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాలతో నష్టపోయిన పంటలను అంచనా వేశామని 7వేల 2 వందల ఎకరాలు పంట నష్టం జరిగిందని, ఇందులో పత్తి, వరి ఎక్కువ శాతం ఉందని అన్నారు.ప్రభుత్వానికి నివేదిక అందజేశామని ఆయన అన్నారు.

## పంట నష్టపోయిన రైతులు యాప్‌లో నమోదు చేయించుకోవాలి

హుస్నాబాద్ రూరల్,నవంబర్ 2,ప్రభాతవార్తమొంథా తుఫాన్ కారణంగా పంటలు నష్టపోయిన రైతులు తమ వివరాలను వ్యవసాయ అధికారులను సంప్రదించి యాప్‌లో నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి పూజ తెలిపారు.సోమవారం (నేడు) మండల వ్యవసాయ అధికారుల బృందం మండల పరిధిలోని అన్ని గ్రామాలలో పర్యటించనున్నారని పంటలు నష్టపోయిన రైతులందరూ గ్రామాల్లో ఉండి ఆ క్లస్టర్ ఏఈవోను సంప్రదించి వివరాలను యాప్‌లో నమోదు చేయించుకోవాలని సూచించారు.

## మల్లికార్జున స్వామి,పోచమ్మ దేవాలయాలనిర్మాణానికి భూమిపూజ



**గజ్వేల్, నవంబరు 2 (ప్రభాతవార్త):** శ్రీకృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో ప్రజ్ఞాపూర్‌లో ఆదివారం శ్రీ మల్లికార్జునస్వామి, పోచమ్మ దేవాలయాల నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జగదేవ్‌పూర్ మాజీ జెడ్‌పిటిసి యెంబరి రామచంద్రం, సిద్దిపేట జిల్లా యాదవ సంఘం ప్రధాన కార్యదర్శి రవీందర్‌యాదవ్, వనం మల్లేష్‌యాదవ్, పత్తి బాబు, స్థానిక మాజీ కౌన్సిలర్ పంబాల శివకుమార్, శీర్ల మల్లేష్‌యాదవ్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణ యాదవ సంఘం అధ్యక్షుడు దువ్వల బిక్షపతియాదవ్, ప్రధాన కార్యదర్శి ఎక్కలదేవి కనకరాజుయాదవ్‌లు మాట్లాడుతూ శ్రీకృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో మల్లికార్జునస్వామి, పోచమ్మ దేవాలయాల నిర్మాణానికి భూమిపూజ చేయడం జరిగిందన్నారు. త్వరలో ఆలయాల నిర్మాణం పూర్తి చేస్తామని, ఇట్టి కార్యక్రమానికి యాదవ సంఘం సభ్యులతో పాటు గ్రామస్తులు సహకరించాలన్నారు. కార్యనిర్వాహక అధ్యక్షుడు చీర్ల యాదగిరి, రొట్టెల శ్రీనివాస్, రొట్టెల ఐలేష్‌యాదవ్, మలమైన లింగంయాదవ్, దువ్వల శ్రీనివాస్‌యాదవ్, నాగరాజుయాదవ్, కృష్ణయాదవ్, కడారి ఐలయ్య, గట్టు రమేష్, కటికం స్వామి, మంద నరేష్‌యాదవ్, కనమైన రమేష్, రొట్టెల ఐలయ్య, కొనమైన రాజయ్య, మలమైన మల్లేష్‌యాదవ్, మంద సదానందం, దువ్వల ఎల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ మండల ఎస్సీసెల్ అధ్యక్షులుగా ప్రశాంత్



**చిన్నకోడూరు, నవంబరు 2, ప్రభాతవార్త :** చిన్నకోడూరు మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులుగా రామంచ గ్రామానికి చెందిన కొమ్ము ప్రశాంత్‌ను నియమించారు.ఈ మేరకు ఆదివారం చిన్నకోడూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్ సమక్షంలో జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు కొమ్ము విజయ్‌కుమార్ చేతుల మీదుగా నియామకం పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సీ సెల్ మండల అధ్యక్షులుగా నియమితులైన ప్రశాంత్ మాట్లాడుతూ మండలంలో ఎస్సీ సెల్ విభాగాన్ని మరింత పటిష్టం చేయడానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. తనపై నమ్మకం ఉంచి పదవి అప్పగించిన పదవి రావడానికి సహకరించిన ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ప్రితం, సీనియర్ నాయకులు మైనంపల్లి హన్మంతరావు, నియోజకవర్గ ఇన్‌చార్జి పూజల హరికృష్ణ, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు విజయ్‌కుమార్, మండల పార్టీ అధ్యక్షులు మీసం మహేందర్‌యాదవ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

## జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి



**నారాయణఖేడ్, నవంబర్2 ప్రభాతవార్త:** హైదరాబాద్ పట్టణంలోని జీహెచ్‌ఎంసీ పరిధిలోనిజూబ్లిహిల్స్ ఉప ఎన్నికల్లో బాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు మద్దతుగా షేక్‌పేట్‌డివిజన్లో ఇంటింటి ప్రచారంలో నారాయణఖేడ్ శాసనసభ్యులుడాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి పాల్గొని షేక్‌పేట్ ముఖ్యకాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు.

# పథకాల అమలులో ప్రభుత్వం విఫలం

**–జిల్లాఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటిసభ్యులు ఇమ్మయ్య**

**పుల్కల్, నవంబరు 2, ప్రభాతవార్త:** శాసన సభ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ చేసిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం అయిందని జిల్లా ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటి సభ్యులు కాశపాగ ఇమ్మయ్య ఆరోపించారు. ఆదివారం తాడ్దానిపల్లి చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఇమ్మయ్య మాట్లాడుతూ నిరుపేదలకు నీడ ఇచ్చేందుకు ప్రవేశ పెట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం ముందుకు సాగడం లేదని ఎద్దేవ చేశారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో నివాసముంటున్న ఎస్సీ, ఎస్టీ, బిసి,మైనార్టీలకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం హామి చేసిందని గుర్తు చేశారు. ఆరు గ్యారంటీల పేరుతో ప్రజనీకాన్ని నిలువునా మోసం చేసిందని ఆందోళన వ్యక్తం చేశారు. అందోల్ అసెంబ్లి నియోజకవర్గంలో పేదలకు మంజూరైన ఇండ్లపై రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఏనాడూ సమీక్షించిన పాపన పోలేదని ఆభ్యంతరం వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా మొదటి విడతగా లక్షలాది మంది లబ్దిదారులకు ఇండ్ల మంజూరి పత్రాలను జారీ చేశారని, మొదటి విడతగా కేటాయించిన ఇండ్లను ఎక్కడ సక్రమంగా నిర్మించలేదన్నారు. ఇండ్లు నిర్మించుకోని వారికి రద్దు చేసి ఇతరులకు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకుంటున్న వారికి ఇండ్ల నిర్మాణానికి ప్రతి లబ్దిదారుడికి ఇసుకను ఉచితంగా ఇస్తామని గొప్పలు చెప్పిన ప్రభుత్వం ఆచరణలో అమలు చేయడం లేదని ఎద్దేశ చేశారు. ప్రభుత్వ తీరును ప్రజలు గమనిస్తున్నారని, రాబోయే రోజుల్లో తగుని గుణపాఠం చెప్పడం తథ్యమన్నారు.

## పోసానిపల్లిలో బిజెపి జెండా ఆవిష్కరణ




**చౌటకూరు, నవంబరు 2, ప్రభాతవార్త:** మండల పరిధిలోని పోసానిపల్లిలో ఆదివారం భారతీయ జనతా పార్టీ యువ నాయకురాలు చంటి దేవిక ప్రభు బిజెపి జండాను ఆవిష్కరించారు. ఇంటింటికి బిజెపి కార్యక్రమంలో భాగంగా పార్టీ జండాను ఆవిష్కరించామని చంటి దేవిక ప్రభు పేర్కొన్నారు. మండల కేంద్రమైన చౌటకూరు నుంచి పోసానిపల్లి వరకు రహదారి పూర్తిగా అధ్వాన స్థితినిక చేరుకుందని ఆందోళన వ్యక్తం చేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను బలపరిస్తే గ్రామీణ రోడ్లను బాగుచేస్తామన్నారు. 5వ ఫ్యూచర్ సిటీకి మద్దతుగా మండలం నుంచి 20వేల సంతకాలు సేకరణ చేపట్టనున్నామన్నారు. కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్ష,కార్యదర్శులు నీరుడి ప్రవీణ్ ముదిరాజ్, ప్రవీణ్‌రెడ్డి,నాయకులు సార రాజ్‌కుమార్, ముకుందం ముదిరాజ్, గాండ్ల శ్రీనివాస్, గొంగ్లూరు విద్రుడు ముదిరాజ్, మాణిక్‌రెడ్డి,పల్లె ప్రభు కుమార్‌గౌడ్, దేవేందర్, సత్యనారాయణ, బుర్కల రామకృష్ణ, చందాపురం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా బాటలో పాల్గొన్న విద్యుత్ అధికారులు

సంగారెడ్డి టౌన్, నవంబరు 2, ప్రభాతవార్త: మండల పరిధిలోని మంజీరా డ్యాం పరిసరాల్లో ఆదివారం విద్యుత్ అధికారులు ప్రజా బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ ఏడి లక్షణ్ మాట్లాడుతూ విద్యుత్ వైర్ల కింద, విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ల వద్ద పెద్ద ఎత్తున పేరుకు పోయిన పిచ్చి మొక్కలను తొలగించామన్నారు. వారానికి మూడు రోజుల చొప్పున వీధుల్లో తిరిగాడుతూ విద్యుత్ స్థంభాల వద్ద, ట్రాన్స్ ఫార్మర్ల దగ్గర, వైర్ల కింద పెద్దగా పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించేందుకే ప్రజా బాట కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. విద్యుత్ పరమైన సమస్యలు ఉంటే విద్యుత్ శాఖ టోల్ ఫ్రీ నెంబర్ 1213కి కాల్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో విద్యుత్ అధికారులు పాల్గొన్నారు.

## గుడ్‌పల్లిలో దర్గా ఉర్సు ఉత్సవాలు

**జహీరాబాద్, నవంబరు 2, ప్రభాతవార్త:** మొగుడంపల్లి మండల పరిధిలోని గుడ్‌పల్లిలోని హజ్రత్ సయ్యద్ లతీఫ్ కారిదర్గా ఉర్సు ఉత్సవాలను సోమవారం నుంచి ప్రారంభిస్తున్నట్లు దుర్గా ఉర్సు ఉత్సవ కమిటి అధ్యక్షులు మోహన్‌రెడ్డి, ఉపాధ్యక్షులు నాజీం పటేల్, దర్గా సంరక్షకులు సయ్యద్ నహీముద్దీన్‌లు తెలిపారు. మొదటి రోజైన సోమవారం అన్నదాన కార్యక్రమం, రాత్రి9 గంటలకు గుడ్‌పల్లి, ఔరంగనగర్ గ్రామాల నుంచి సందాల్ ఊరేగింపు దర్గా వరకు కొనసాగుతుందన్నారు. మంగళవారం రాత్రి కవ్వాలి పోటీలు ఉంటాయన్నారు. నియోజకవర్గంలోని ప్రజలు దర్గా ఉర్సు ఉత్సవాలకు హాజరై జయప్రదం చేయాలని వారు కోరారు.

## చలో హైద్రాబాద్ గోడ పత్రిక ఆవిష్కరణ

జహీరాబాద్, నవంబరు 2, ప్రభాతవార్త: ఈ నెల 7వ తారీఖున ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు హైద్రాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద నిర్వహించే విశ్రాంత ఉద్యోగుల నిరసన దీక్ష, ధర్నా కార్యక్రమాన్ని పురస్కరించుకుని ఆదివారం పట్టణంలో తెలంగాణ విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జహీరాబాద్ శాఖ సమావేశాన్ని అధ్యక్షులు గడ్డం జనార్ధన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా గడ్డం జనార్ధన్ మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగుల పెండింగ్ సమస్యలను, డిఏ, పిఆర్సి, హెల్త్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. విశ్రాంత ఉద్యోగులు ధర్నా కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నారాయణరెడ్డి, బస్వరాజు, రాజేందర్‌రావు, కలాస్ ప్రభాకర్, అజీమ్, కైలాస్ రాజశేఖర్, నర్సింగ్‌రావు, యాకూబ్ అలీ,మహబూబ్ గౌరి, సైఫోద్దిన్,రమేష్ బాబు, దుర్గయ్య, మల్లేశం, రాందాస్, బాగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ యువకుడు మృతి

**జగదేవ్‌పూర్, నవంబరు 2 (ప్రభాతవార్త)**

:పురుగుల మందు తాగిన యువకుడు చికిత్స పొందుతూ మృతిచెందిన సంఘటన జగదేవ్‌పూర్ మండలం అంతాయగూడ గ్రామంలో చోటుచేసుకుంది. వివరాలిలా ఉన్నాయి. అంతాయగూడ గ్రామానికి చెందిన తిగుళ్ల మల్లయ్య, యాదమ్మల కుమారుడు బాలయ్య(34) వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగించేవాడు. ఇతనికి ఎనిమిది సంవత్సరాల క్రితం దౌలాపూర్ గ్రామానికి చెందిన కళ్యాణి అనే మహిళతో వివాహం కాగా వారికి పిల్లలు పుట్టకపోవడంతో అప్పుడప్పుడు బాధపడేవాడని, గతకొద్ది రోజులుగా ఈ విషయంలో తీవ్ర మనస్థాపానికి గురైన బాలయ్య గతనెల 28వ తేదీన రాత్రి అందరూ నిద్రిస్తున్న సమయంలో ఇంట్లోనే మద్యం మత్తులో పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసుకోగా చికిత్స నిమిత్తం సిద్దిపేటలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఆదివారం ఉదయం 10 గంటలకు మృతిచెందాడు. మృతుని భార్య కళ్యాణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు జగదేవ్‌పూర్ ఎస్ఐ కృష్ణారెడ్డి తెలిపారు

## ఏడుపాయల్లో భక్త సందోహం...



పాపన్నపేట, నవంబర్ 2, ప్రభాతవార్త ఃపవిత్ర పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వన దుర్గ భవాని మాత సన్నిధిలో ఆదివారం భక్తుల సందడి నెలకొంది , ఆదివారం సెలవు దినం కావడంతో భక్తులు పెద్ద సంఖ్యలో ఏడుపాయలకు చేరుకొని అమ్మవారిని దర్శించుకున్నారు, గత కొన్ని రోజులుగా సింగూరు ప్రాజెక్ట్ నుండి దిగువకు నీటిని వదలడం తో ఘనపూర్ ఆనకట్ట మీదుగా పెద్ద ఎత్తున వరద నిజాంసాగర్ వైపు పరుగులు పేడుతుంది, దీంతో అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని రాజగోపాల్ లో ఉంచి పూజలు నిర్వహిస్తున్నారు. భక్తులు అమ్మవారిని రాజగోపురంలో దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటున్నారు. ఈ సందర్భంగా పలు ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు ఆలయ ఇవో చంద్రశేఖర్, సిబ్బంది సూర్య శ్రీనివాస్, ప్రతాపరెడ్డి, శ్యామ్, మధుసూదన్ రెడ్డి, నర్సింలు, బత్తిని రాజు, వరుణ్ చారి, యాదగిరి తదితరులు ఏర్పాటు చేయగా, వేద పండితులు శంకరశర్మ ,పార్థివ శర్మ, రాము శర్మ తదితరులు పూజలు నిర్వహించారు, ఏడుపాయలలో ఏలాంటి సంఘటనలు జరగకుండా పాపన్నపేట ఎస్సై శ్రీనివాస్ గౌడ్ తమ సిబ్బందితో బందోబస్తు చర్యలు చేపట్టారు,.

## బేడా 4 నూతన కార్యవర్గం ఎన్నిక...

రామాయంపేట మున్సిపాలిటీ, నవంబర్ 2, ప్రభాతవార్త ః మున్నూరు కాపు సంఘం రామయంపేట బేడా నంబర్ 4, 2025=26 సంవత్సరానికి గాను కార్యవర్గాన్ని రాష్ట్ర ఉపాధ్యక్షులు దేమె యాదగిరి అధ్యక్షతన స్థానిక సీతయ్య గుడిలో సమావేశమై ఈ కింది కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా బీర రామచంద్రం, ఉపాధ్యక్షులు కర్ల వెంకటేశం, కార్యదర్శి బీర కిషన్, సహాయ కార్యదర్శి లాల నాగరాజు, కోశాధికారి బీర రాము, ఆడిటర్లు బీర బిక్షపతి, బీర బాలచంద్రం, సలహాదారులు బీర స్వామి,బీర ఆంజనేయులు, కస్తూరి శేకర్, అల్లాడి శ్రామాజ్, గాజుల రాజు లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.